## ఆహారభద్రత పాటించకపోతే చర్యలు తప్పవు



16లో.. జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 15, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు








2 లో..

## పంచాయతీ ఎన్నికలు
# ఇప్పట్లో లేనట్లే

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త : రేపో మాపో తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల కోసం పోటీ చేద్దామని భావిస్తున్న ఆశావ హులకు నిరాశ తప్పడం లేదు.. మరోసారి ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి... డిసెంబర్ నుండి అదిగో ఇదిగో అంటూ పంచాయతీరాజ్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తూ మళ్లీ వాయిదాలు వేస్తూ నమ్మకంపై నీరు కారుస్తూ ప్రభుత్వ పెద్దలు వాయిదాలు మీద వాయిదాలు వేస్తూనే ఉన్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభద్రత భావం లో పడేసాయి.. 6 గ్యారంటీలు అమలు చేయకపోవడం రుణమాఫీ పూర్తిగా జరగపోవడం దానికి తోడు రైతు భరోసా కూడా పూర్తిగా రైతుల ఖాతాల్లో పడకపోవడం..

- కుల గణన ఫెయిల్యూర్ తో ప్రభుత్వం పరేషాన్
- ప్రభుత్వ వ్యతిరేకతపై ఇంటలిజెన్స్ నివేదిక
- 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు..
- సంవత్సర కాలంగా సర్పంచుల కోసం పంచాయతీల ఎదురుచూపు
- జూన్ లో ఒకే సారి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు..?
- తమిళనాడు తరహాలో రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ఆలోచన..

# డుమ్మా.. మాస్టార్లు..!



2 లో..

- నువ్వొక రోజు... నేనొక రోజు పరస్పర సహకారం
- తండాలనే ఎంచుకుంటున్న.. ఆ మాస్టార్లు....
- ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నర్సింహులపేట,ప్రభాతవార్త: మండలంలో కొన్ని గ్రామాలు,కొన్ని తండాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులకు హాజరుకాకుండా ఒకరికొకరు సహకరించుకుంటూ షిఫ్ట్ పద్ధతుల్లో అండర్స్టాండింగ్ చేసుకుంటూ నువ్వొక రోజు.. నేనొక రోజు ..అంటూ సెలవులు పెడుతూ గైహాజరవుతూ విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఓ తండాలో ముగ్గురు విద్యార్థులు ఉండాగా.. ఆ పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలితో పాటు ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు.ఒకరు సెలవులో ఉంటూ.. ఒకరు డ్యూటీలో ఉంటున్నారు.ఒక రోజు ఇద్దరూ వస్తే సమయానికి రారు..



## వెళ్లొస్తావమ్మా...
# దీవించవమ్మా...

- కోర్కెలు తీర్చే దేవతలు భక్తులకు కొంగుబంగారం
- శుక్రవారం మొక్కులు సమర్పించిన భక్తులు
- మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర్ దేవతలకు మొక్కులు
- మొక్కులకోసం ఎగబడిన భక్తులు
- నేడు దేవతలు వనప్రవేశం

తాడ్వాయిప్రభాతవార్త(14 ఫిబ్రవరి) : వెళ్లొస్తమమ్మా.. దీవించవమ్మా అని భక్తులు చివరిరోజున దేవతలకు మొక్కులు సమర్పించారు. ఫిబ్రవరి మాఘశుద్ధపౌర్ణమి పురస్కరించుకుని తేది12,13,14,15 నాలుగు రోజుల, జుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది. కొంగుబంగారమైన సమ్మక్కసారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు దేవతలను గతంలో కోరిన కోర్కెలకు మొక్కులను సమర్పించుటకు మినిజారకు మేడారం తరలివచ్చారు. శుక్రవారం ఉదయం వాచ్చినవాళ్లు, గురువారం రాత్రివచ్చి విడిదిచేశారు. ప్రముఖులు వీళ్లంతా, పోలీసు అధికారులు, రాజకీయ నాయకులు దేవతవకు వెళ్లొస్తమంటూ దీవించమని దేవతలను వేడుకున్నారు. శుక్రవారం కూడ గద్దెలపై భక్కులు కిటకిట లాడారు.



2 లో..

# పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే

### మొదటిపేజీ తరువాయి

దానికి తోడు సమగ్ర కుల గణనతో బీసీల ఎదురుదాడితో పాటు ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందని ఇంటలిజెన్స్ నివేదికతో ప్రభుత్వం అప్రమత్తమై పంచాయతీరాజ్ ఎన్నికలను వాయిదా వేయక తప్పడం లేదు.

### సంవత్సర కాలంగా సర్పంచుల కోసం పంచాయతీల ఎదురుచూపు

గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2019 ఫిబ్రవరి 2న జరిగిన పంచాయతీరాజ్ ఎన్నికల అనంతరం వారి పదవీకాలం పూర్తయి సంవత్సర కాలంగా పంచాయతీలు సర్పంచ్ లు లేక వెలివెలబోతున్నాయి. గత సంవత్సరం నుండి పంచాయతీ కార్యదర్శులు పంచాయితీల నిర్వహణ చేయలేక సతమతమవుతున్నారు. జనవరి చివరలో కానీ ఫిబ్రవరి మొదటి వారంలో కానీ ఖచ్చితంగా ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేస్తూ గ్రామ మండల జిల్లా స్థాయిలో ఓటర్ల జాబితా సిద్ధం చేస్తూ ఎన్నికల అధికారులకు కూడా శిక్షణ కూడా పూర్తి చేయడంతో ఎన్నికలు ఎలాగైనా జరుగుతాయని అందరూ భావించారు. ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాలు చేయని కులగనన చేసి తెలంగాణ ప్రజలను తమ వైపు తిప్పుకొని పంచాయతీరాజ్ ఎన్నికల్లో ఎలాగైనా గెలుస్తామని ఆశతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనున్న రాష్ట్రంలో 56 శాతానికి ఎక్కువగా ఉన్న బీసీలకు నిరశ కలిగించే నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం వెనుకడు చేసి మళ్లీ కులగనన చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీరాజ్ ఎన్నికలు మరోసారి వాయిదా పడక తప్పదని అర్థమవుతుంది.

### 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు..

బీసీ కులదరణ పై ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని ఆవేశంగా ప్రకటించారు. ఇప్పుడు ఆవేశమే కాంగ్రెస్ ప్రభుత్వానికి సంకెళ్లు వేస్తోంది 42 శాతం బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే పరిస్థితి ఏర్పడింది.

### జూన్ లో ఒకే సారి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు..?

స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. ఈ నెల 15న ఎన్నికల షెడ్యూల్ వస్తుందని గ్రామాల్లో ఆశావహుల ఉత్కంఠ ఒక్కసారిగా చల్లారిపోయింది. బీసీల సంఖ్య తగ్గిందనే ఆరోపణల నేపథ్యంలో అవసరమైతే మరోసారి రాష్టంలో కులగణన సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది దీనికి తోడు కులగణన, బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ, పార్లమెంట్ లో పెట్టి ఆమోదించేందుకు సమయం పట్టే అవకశం ఉంది. దీంతో స్థానిక సంస్థలకు, మున్సిపాలిటీలకు ఎన్నికలు మరో సారి వాయిదా పడే అవకాశం ఉంది. దీంతో ఇప్పటికే పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. జడ్పీటీసీ, ఎంపీటీసీలకు 2019 మే నెలలో ఎన్నికలు జరిగాయి. గతేడాది జులై 3న మండల పరిషత్, జులై 4న జిల్లా పరిషత్‌ల పాలక మండళ్ల పదవీకాలం ముగిసింది

### తమిళనాడు తరహాలో రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ఆలోచన..

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించరాదు అందుకే తమిళనాడు తరహాలో రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూలులో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేయాలని రాష్ట్ర నాయకులు భావిస్తున్నారు. పార్లమెంటులో ప్రవేశ పెట్టి ఆమోదం పొందేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుధీర్ఘంగా జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ స్నేహపూర్వక పార్టీల ఎంపీల మద్దుతు తీసుకోనున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో స్థానిక సంస్థలతో పాటు మున్సిపాలిటీలకు మే లేదా జూన్ నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో 6 నెలలు స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలోనే కొనసాగనున్నాయి. మొత్తంగా ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో.. వేచి చూడాల్సిందే... ఎన్నికలు ఆలస్యం అయ్యే కొద్ది రాష్ట్రం లోని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీల్లో పాలన పడకేస్తుంది..

# డుమ్మా.. మాస్టార్లు..!



### మొదటిపేజీ తరువాయి

ఇలా మిగతా కొన్ని పాఠశాలల్లో కూడా ఇదే తతంగం జరుగుతుంది. ఆ మాస్టార్లకు ఒకరోజు వేతనం నిలిపివేత ఇటీవల కాలంలో ఓ తండాలోని పాఠశాలకు విద్యార్థులు వచ్చారు. సమయానికి ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫోన్లో సమాచారం అందించారు. విషయం తెలిసిన మండల విద్యాశాఖ అధికారి పరిశీలన చేసి ఆ ఉపాధ్యాయులకు షోకాస్ నోటీస్ జారీ చేస్తూ ఒక రోజు వేతనాన్ని నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. సమయానికి రారు.. ముగియక ముందే తాళం కొంతమంది ఉపాధ్యాయులు తండాల్లో, గ్రామాల్లో విధులు నిర్వహిస్తూ.. హన్మకొండవరంగల్‌ఖమ్మం జిల్లాల నుండి రాకపోకలు సాగిస్తూ తొందరగా ఇంటికి వెళ్లాలని సమయానికి బస్సు మిస్ అవుతుందనే ఉద్దేశంతో పాఠశాల ముగిసే సమయానికి ముందే విద్యార్థులను ఇంటికి పంపించి తాళాలు వేసి బయలుదేరుతున్నారు. కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు, ఆయా క్లస్టర్ల పరిధిలోని సీఆర్పీలు పాఠశాలల్లో తనిఖీలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, పలు ప్రజాసంఘాల నాయకులు, పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

# వెళ్లొస్తవమ్మా... దీవించవమ్మా

### మొదటిపేజీ తరువాయి

జాతర భక్తులతో జనసంద్రంగా మారరింది.

### మంత్రి సీతక్క, కలెక్టర్ మొక్కులు..

జాతర చివరిరోజున మంత్రిసీతక్క, కలెక్టర్ దివాకర్ మేడారాన్ని సందర్శించారు. సమ్మక్కసారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులు తిరిగి శనివారం గమ్యస్తానాలకు వెల్తారు. ఇరువురు కూడ కుటుంబంబ సమేతంగా దేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఇరువురికి అమ్మవార్ల తీర్థప్రసాదాలు సమర్చించారు. డిపిఆర్ ఓ,, సీతక్క వెంట పార్టినాయకులు, పూజారులు ఉన్నారు.

### నేడు దేవతలు వనప్రవేశం

దేవతలు నేడు శనివారం వనప్రవేశం చేయనున్నారు. ఏవిధంగా



ఊరిలోని గుడి నుంచి గద్దెలకు చేరుకున్నారో, అదేవిదంగా శనివారం జాతరముగిసిన చివరిరజున గద్దెలనుంచి మహాజాతరలొ జరిగినట్లు పూజారులు చేస్తారు. ఈరోజుతొ పూజారుల దీక్షలు పూర్తవును. భక్తలు





# పిడిఎఫ్ బియ్యం పట్టివేత.....

### ప్రభాత వార్త ఎల్కతుర్తి

మధ్యాహ్నం రెండు గంటలకు సూరారం గ్రామంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నాయని సమాచారం రాగా వెంటనే ఎస్సై ప్రవీణ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ విటల్ కానిస్టేబుల్ రాజు హోంగార్డ్ వీరస్వామి అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా సూరారం గ్రామ చర్చి పక్కకు దాదాపు 31 క్వింటాల ప్రజా పంపిణీ బియ్యం బస్తాలు ఉండగా ఇట్టి బస్తాల ప్రక్కనే నర్రావుల ఆంజనేయులు సన్నాఫ్ మల్లయ్య వయసు 25 సంవత్సరాలు వృత్తి గంగిరెద్దుల గ్రామం కొప్పూర్ మండలం భీమదేవరపల్లి అనునతడు ప్రజల వద్ద నుండి పది రూపాయల కిలో చొప్పున పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి వాటిని తిరిగి కిలో 16 రూపాయలు చొప్పున కోళ్ల ఫారాలకు అమ్ముతాడని తెలుపగా నర్రావుల ఆంజనేయులుపై ఎస్ఐ గారు కేసు నమోదు చేసినారు



# వన దేవతలకు మొక్కులు చెల్లించిన...

### మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం మండలం లోని ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర కు, కొండాయి మండలం లోని గోవిందరాజులు నాగులమ్మ, సారలమ్మ జాతరకు హాజరై మొక్కులు చెల్లించుకున్నా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన దేవతలగా కొలువబడే సమ్మక్క సారలమ్మ ల దీవెనలు ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలపై ఈ ప్రజా ప్రభుత్వం పై ఉండాలని కోరిన కోర్కెలు తీర్చే తల్లులు సమ్మక్క సారలమ్మ జాతరల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అభివృద్ధి చేస్తామని మేడారమ్మ జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అదే విధంగా కొండాయి, ఐలా పూర్, బయ్యక్కపేట లో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు కేటాయించడం జరిగిందని రాబోయే జాతర లోపు ఇంకా మరిన్ని నిధులు కేటాయించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :* తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలం గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం మంత్రిని నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి, కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని పి.డి.యస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నర్సింహారావు లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ బిల్డింగ్ వద్ద పి.డి.యస్.యు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంపాటి పృథ్వి, బి.నరసింహారావులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాలలో ఫుడ్‌పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోవక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో



అరకొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోని తరగతి గదులు, శిథిలావస్థలో బిల్డింగులు, అద్దె భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు సంక్షోభంలో కూరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు, ఉద్యోగుల జీతవత్యాలకు కూడా సరిపోని స్థితి నెలకొన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 నిధులు కేటాయించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ ద్వారా విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన యు.జి.సి. నూతన ముసాయిదా 2025ను రద్దు చేయాలని, అమెరికాలో భారతీయ పౌరులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొనసాగిస్తున్న అమానవీయ దుశ్చర్యాలను, అక్రమ అరెస్టులను మోడీ ప్రభుత్వం ఖండించి, భారతీయ విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి.డి.యస్.యు. రాష్ట్రనాయకులు కావ్య, పి.అనూష, కె.యు. కన్వీనర్‌బాలు, శ్రీజ, సాధన, గణేష్, చారి, వంశీ, వినయ్, పవన్ కళ్యాణ్, గని, యాదగిరి, హరికృష్ణ, రాజశేఖర్, సాయి, నాగరాజు, వెంకటేష్, రాకేష్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బివిపి ఆధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ వికాస్ పరిషత్ (బివిపి)

*ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ దేశాయిపేట లోని నాగార్జున ప్రైమ్ హై స్కూల్ లో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బివిపి కార్యదర్శి కె. సత్యనారాయణ మాట్లాడుతూ బీవిపి నిర్వహించే కార్యక్రమాలలో అనీమియా కార్యక్రమం ముఖ్యమైనది గా తెలిపారు. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడం వారిలో సంస్కారం నేర్పించడానికి బృంద గీతాల పోటీలలో పాటు



వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు..అదేవిధంగా ప్రమాద వశాత్తూ అంగవికలురైన వారికి తమ సంస్థ నుండి కృత్రిమ అవయవాలను అందచేస్తున్నట్లు పేద రైతులకు అసరగ ఉండేందుకు పవర్ స్ప్రేయర్ లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.. బివిపి అధ్యక్షుడు డా. డి. సుధీర్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కన్వీనర్ జై పాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు. తమ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించారు. అనంతరం 8,9,10 తరగతుల కు చెందిన 120 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారిలో హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న విద్యార్థులకు ఐరన్ విత్ ఫోరిక్ ఆసిడ్ ,కాల్షియం విటమిన్ డీ 3 మందులను పంపిణీ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు ఫార్మసీ విద్యార్థులు సోనాలిక ,ఆసిఫా, గీతా, అఖిల పాల్గొన్నారు.



## మహా శివరాత్రికి ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 14, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈనెల 26 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారుల తో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హోమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్మెంట్ చేపట్టాలని, తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్ళ, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతం లో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు , అగ్నిమాపక నిరోధకలు, తగినంత బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్,శ్రీనివాస్ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, పోలీసు ఎస్ ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేయూ విసి, రిజిస్ట్రార్‌కు కృతజ్ఞతలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :* కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ముగ్గురికి కాంట్రాక్ట్ అధ్యాపకులు యొక్క ఆర్డర్స్ను రెన్యువల్ చేయటం జరిగింది 60సంవత్సరాలు దాటిపోయిన వాళ్లు ఆగస్టు నెలలో రిటైర్డ్ అయిన డాక్టర్ జి. లక్ష్మారెడ్డి అక్టోబర్లో రిటైర్డ్ అయిన డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఆదిరెడ్డి లకు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం ముగ్గురు జాయిన్ కావడం జరిగింది దీనికి సహకరించిన కేయూ వీసీ రిజిస్ట్రార్‌లకు ఉన్నత విద్య మండలి సెక్రటరీ, చైర్మన్‌కు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్‌గా స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## టూ వీలర్ ఢీకొన్న కారు

### యువకుడికి తీవ్ర గాయాలు.

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*



కమలాపూర్ రాంపూర్ రోడ్డు మార్గంలో ఉన్న గట్టమ్మ దగ్గర శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భూపాల్ పల్లి నుండి ఆజంనగర్ కు టూ వీలర్ పై వెళ్తున్న కొంపెల్లి మధుకర్ ను స్కార్పియో వాహనం ఎదురుగా ఢీ కొట్టింది. ప్రమాదంలో గాయపడ్డ మధుకర్ జిల్లా కేంద్రంలో వర్కర్ గా కొనసాగుతున్నట్లు తెలిసింది. అతని స్వస్థలం కిష్టాపూర్ గ్రామంగా తెలిసింది. స్థానికులు 108 కు ఫోన్ చేసి అంబులెన్స్ ద్వారా జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ కు తరలించినట్లు తెలిసింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అప్పులు చేసి అభివృద్ధి చేశాం

### ఇక ఆత్మహత్యే శరణ్యం

### పెండింగ్ బిల్లుల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన మాజీ సర్పంచ్

### మాజీ సర్పంచుల సమస్యలు పరిష్కరించాకే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్

*నడికూడ, ఫిబ్రవరి 14,(ప్రభాతవార్త) :* గ్రామ అభివృద్ధిలో భాగంగా చేసిన పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయంటూ,అప్పులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశానని మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు వాటర్ ట్యాంక్ ఎక్కి ఇక ఆత్మహత్య శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ పంచాయతీ ముందు మాజీ సర్పంచ్ తో పాటు కొందరు గ్రామస్తులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఊర రవీందర్ రావు విలేకరులతో మాట్లాడుతూ... గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం, మన ఊరు మన బడి కార్యక్రమంలో చేసిన పనులు, సిడిపి నిధుల నుండి గ్రామపంచాయతీ డెవలప్మెంట్ కోసం, ఇతర పనుల కోసం 50 లక్షల వరకు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్నా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. గ్రామాల్లో సర్పంచులు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేశారని సర్పంచుల సమస్యలు పరిష్కరించే వరకు ఎన్నికలు నిర్వహించవద్దని ఆయన డిమాండ్ చేశారు.



# గిరి బిడ్డల భవిష్యత్తుకై మార్గదర్శకాలు

**-కెరీర్ గైడెన్స్ కు శ్రీకారం**

**-రంగంలోకి పీవో రాహుల**

**-విద్యా సంస్థల్లో మాస్టర్ ప్లాన్**

**-విద్య,ఉద్యోగ సమాచారంపై ఫ్లెక్సీలు**

**-పీవో చర్యలతో సత్ఫలితాలు**





భద్రాచలం,ప్రభాతవార్త : గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతికై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన, టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్,ఇంటర్,డిగ్రీ తర్వాత ఏ ఏ కోర్సులు చదవచ్చు, వాటి వల్ల ప్రయోజనం ఏమిటి, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలపై సమాచారం తో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు. భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్ ఐపీఎస్ ఉద్యోగం సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు.

**-గిరి బిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-ఐటీడీఏ పీవో రాహుల్**



గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలు తమ తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి, తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగ్గ ఎంపిక చేసుకొని విద్యలో రాణించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ పిలుపునిచ్చారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య,ఉద్యోగ సమాచారం కోసం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విద్యా సంస్థల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాలబాలికల్లో అంతరంగతంగా దాగివున్న టాలెంట్ ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తదుపరి కోర్సులపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వెల్లడించారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా.. టీచర్లు బాల బాలికల విద్యా ప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి వారికి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయపాలన పాటించాలని, స్టడీ అవర్స్ కచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నట్లు పిఓ తెలిపారు. ప్రతి స్కూల్ నుంచి అయిదుగురు పిల్లలను ఎంపిక చేసి ఈ ప్రతిభ ప్రోత్సాహక పరీక్షకు పంపించాలని కోరారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణత శాతం పెంచాలని పిఓ సూచించారు. ప్రతి మండలంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా బాల బాలికలను సమీకరించి కెరీర్ గైడెన్స్ ను విజయవంతంగా నిర్వహించాలని పిఓ సూచించారు. వివిధ ఉద్యోగులచే వారు ఎలా ఉద్యోగం సంపాదించారు...? దానివల్ల కలిగిన ప్రయోజనం పిల్లలకు అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫే ర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, ఏటిడివోలు వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి**

**వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి**

**వ్యాపార నైపుణ్య శిక్షణా శిబిరాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి**

**గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్**



ఖమ్మం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కస్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ, మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ కార్పొరేటు విద్య సంస్థలకు కోమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**మంద శ్రీకాంత్ ఆేసీ। హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి**

*ఫిబ్రవరి 14, ప్రభాతవార్త బాలసముద్రం :*

హనుమకొండ నగరంలో జిల్లా కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్య సంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అలాగే డీఈవో ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున నగరంలోని రాంనగర్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలు, జూనియర్ కళాశాలలు, అలాగే స్కూల్స్ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వేల లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారు. ఒక్క కాలేజీకి పర్మిషన్ తీసుకోనీ నాలుగు ఐదు బ్రాంచ్ లు ఏర్పాటు చేసుకోనీ నడిపిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఇప్పటి వరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అలాగే డీఈవో ఒక్క కాలేజీకి స్కూలు కి కూడా పొయ్యి పర్యవేక్షించిన పాపాన పోలేదన్నారు. నగరంలో ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు, సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్న కూడా బోర్డ్స్ పెట్టి నడిపిస్తున్నారు అని అన్నారు. గతంలో ఈ సమస్యలపై డిఐఈఓ కి, డీఈఓ కి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా వారి పైన చర్యలు తీసుకోలేదన్నారు. ఇలాంటి అధికారులు ఉండడం వల్లనే హనుమకొండ నగరంలో జిల్లా కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలు విచ్చలవిడిగా రెచ్చి పోయి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల గుర్తింపును రద్దు చెయ్యాలి అన్నారు. అలాగే వారికి కొమ్ముకాస్తున్న హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, సాయి కుమార్, మల్లేష్, అజయ్, పవన్, నాగరాజ్ , సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు.






## హనుమకొండ బస్టాండ్ లో వికలాంగుల కొరకు వీల్ చైర్ ఏర్పాటురీజినల్ మేనేజర్ డి. విజయభాను

*ఫిబ్రవరి 14, ప్రభాతవార్త బాలసముద్రం :*

హనుమకొండ బస్టాండ్ లో వికలాంగులు, వృద్ధులు, నడవలేని పేషెంట్లు కొరకు ప్రత్యేకంగా ఉచిత వీల్ చైర్ ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను ఒక ప్రకటనలో తెలియజేశారు. వికలాంగులు, వృద్ధులు, నడవలేని పేషెంట్ల సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణలోకి వికలాంగులు వృద్ధులు నడవలేని పేషెంట్లు రాగానే వారి వెంట వచ్చిన వారు బస్టాండ్ ఎంక్వయిరీ వద్ద కి వచ్చి ఎంక్వయిరీలో తెలియజేస్తే వెంటనే వీల్ చైర్ ద్వారా బస్టాండ్ లో వారు వెళ్లవలసిన బస్సు పాయింట్ వద్దకు తీసుకువెళ్లే ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సౌకర్యాన్ని వికలాంగులు వృద్ధులు నడవలేని పేషెంట్లు ఉపయోగించుకోవాలని రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలియజేశారు.



## మైలారం గ్రామంలో దుర్గమ్మ పండుగ కోలాహలం

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 15*

రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు దుర్గమ్మ పండుగ వేడుకలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి దంపతులు.రాయపర్తి మండలం మైలారం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి గారు తన భర్తతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ దుర్గమ్మ పండుగ వంటి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, ఇవి సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పండుగ సందర్భంగా గ్రామంలో వివిధ సాంప్రదాయ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.



## బడుగు రజితకు నివాళులర్పించిన రేణుకుంట్ల సదయ్య.

*శాయంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*

శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడుగు రవీందర్,అశోక్ సోదరి బడుగు రజిత ఇటీవల పరమపదించినారు. శుక్రవారం ఆమె దశదినకర్మ కార్యక్రమానికి పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహరాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి, కొమ్ముల సంతోష్,రేణికుంట్ల కుమారస్వామి, ధారంగుల చంద్రప్రకాష్,వల్లెపు దిలీప్ పాల్గొన్నారు.



## గురుకుల పనివేళలు మార్చండి ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి

*కొత్తగూడ ఫిబ్రవరి 14 ప్రభాత వార్త*

రాష్ట్రంలోని అన్ని గురుకులాలను ఒకే మేనేజ్మెంట్ కిందకు తీసుకురావాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గురుకులాల్లో అసంబద్ధమైన పనివేళలను మార్చాలని, డిప్యూటీ వార్డెన్లను నియమించాలని, ఆరోగ్య కార్డులు ఇచ్చి కార్పోరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందించాలని, ప్రిన్సిపల్, అధ్యాపకులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలోని పండిట్ సిర్టీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి ప్రమోషన్స్ కలిపించాలని అన్నారు. సి ఆర్ టి లకు మినిమం టైమ్ స్కెల్ చెల్లించాలని, కన్ వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయ పోస్టులు మంజూరి చేయాలనీ, ఎన్నికలలో హామీ ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను ప్రకటించాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని 30 శాతం ఫిట్మెంట్ తగ్గకుండా అమలు చేయాలని, రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయవద్దని , ప్రీ ప్రైమరి తరగతులను అంగన్వాడీలో కలపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూటీ ఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రావు, టీ పి టీ ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య, టీ ఎస్ యూ టీ ఫ్ మండల అధ్యక్షులు పూణెం రామచందర్, గంగారం మండల ప్రధాన కార్యదర్శి చుంచ శ్రీనివాస్, మల్కం వీరస్వామి,చుంచ సారయ్య, వాసం కిషిందర్, సాయిలు, శివక్రిష్ణ మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



## ఉద్యమ కారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి గా వజ్జ రవి



*కొత్తగూడ ఫిబ్రవరి 14 ప్రభాత వార్త*

కొత్తగూడ మండలం ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా వజ్జ రవి ని నియమిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్ ప్రకటించారు. కాగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రవి సామాజిక తెలంగాణ ఉద్యమ అభివందనాలు తెలిపారు.

## అర్హులందరికి పథకాలు అందజేయాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణలు డిమాండ్ చేసారు. కేసముద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తీరులో వెనకబడిపోయిందని దీనికి నిరసనగా ఈనెల 20న ఎన్డీ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరు ఈ కార్యక్రమాలకు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. సంబంధిత వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ, ఇఫ్టూ నాయకులు శివారపు శ్రీధర్, బట్టు నాగేశ్వర్‌రావు, ఎం వెంకన్న, సూరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, సంజీవ, ఉపేందర్, ఆదినారాయణ, వీరయ్య, దూడయ్య, సరస్వతి, రుక్కమ్మ, సరిత, రంగమ్మ, ప్రమీల, జయమ్మ, పార్వతి, కమ్లి, రాధిక, లలిత పాల్గొన్నారు.



# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలి

**మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా**

**పి ఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి**



**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** నల్గొం డ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజక వర్గం ఎన్నికల్లో పి ఆర్ టి యు టి ఎస్ అధికారిక అభ్యర్థి అయినటువంటి శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు కళాశాల పనివేళల అనంతరం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులను కలసి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం పొందే విధంగా కృషి చేస్తానని అలాగే 010 ద్వారా వేతనాలు ఇప్పిచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యా యులకు అందరికీ మంచి ఫిట్ మెంట్ తో కూడిన పి .ఆర్. సి ని ఇప్పిస్తానని అన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించిన అనంతరం మొదటి ఆరు నెలల లోపే సి .పి.ఎస్ ను రద్దు చేయిస్తానని, అలాగే ఈ రోజుల్లో ఎంతో ఖరీదైనటువంటి వైద్యాన్ని పూర్తిగా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా నగదు రహిత వైద్యాన్ని కార్పోరేట్ హాస్పిటల్లో పొందే విధంగా నూతన హెల్త్ స్కీమ్ ను అమలుపరిచే విధంగా ఈ. హెచ్ .ఎస్ (ఎంప్లాయ్ హెల్త్ కార్డు) లను ఇప్పిస్తానని అన్నారు. అంతేకాకుండా కేజీబీవీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలకు మరియు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం సి ఆర్ టి లకు .మినిమం టైం స్కేల్ ను వర్తింపజేయిస్తానని అన్నారు. గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న బోధన సిబ్బందికి బోధ నేతర పనులు లేకుండా ప్రతి గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య అవసర నిమిత్తం ఎనిమిది గంటలపాటు ఒకరు చొప్పున ప్రతి పాఠశాలలో ముగ్గురు ఏఎన్ఎం లను మరియు కేర్ టేకర్ లను నియమించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమయ సారిణి (టైం టేబుల్) ను సవరించి పని వేళలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అయ్యే విధంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు అయ్యేటట్లు కృషి చేస్తానని అన్నారు. మీలో ఒక్కడిగా, మీ బిడ్డగా, మీ సోదరునిగా, ఆదరించి చట్టసభలకు పంపినట్లయితే ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా ఏ పార్టీలో చేరకుండా నిస్వార్థంగా కేవలం ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల మరియు అధ్యాపకుల సమస్యలను చట్టసభలో వినిపించే ఉపాధ్యాయుల వాణిగా బాణిగా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల సేవకే అంకితం అవుతానని అన్నారు...కార్యక్రమం లో ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం గారు, మాజీ ఉమ్మడి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ దేవులపల్లి సత్యనారాయణ గారు, (ప్రోగ్రెసివ్ మోడల్ టీచర్స్ అసోసియేషన్,) రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్ గారు మరో మాజీ ములుగు జిల్లా అధ్యక్షుడు శ్రీ కాసర్ల రమేష్ గారు మరియు గోవిందరావుపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కణతల నాగేశ్వరరావు గారు, పాడియా తులసి రామ్ గారు, ములుగు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సానికొమ్ము ముకుంద రెడ్డి గారు, శివప్రసాద్ గారు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు రాజయ్య గారు శ్రీరాములు గారు తదితరులు పాల్గొన్నారు .

## ములుగు జిల్లాలో విద్యా వెలుగులు నింపుతున్న డిఎన్ఆర్ ట్రస్టు డిఎన్ఆర్ ట్రస్ట్ అభినందనీయం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**

**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లంపల్లి ప్రాంగణం నందు ప్రధానోపాధ్యాయులు వజ్జ తిరుపతి అధ్యక్షతన, డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప రెడ్డి గారి సారథ్యంలో నిర్వహించిన డిఎన్ఆర్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్స వం కార్య క్రమం నకు ..ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ ములుగు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన పిల్లలను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ డిఎన్ఆర్ ట్రస్ట్ వారు పేద పిల్లలకు గుణాత్మకమైన విద్య అందాలని ఇంకా వారు ఉన్నత విద్యలో ఎవరి కోసం ఎదురు చూడకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు ఆర్థికంగా చేయూతనిస్తూ ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయం. డిఎన్ఆర్ ట్రస్టు వారు ఐఐటి బాసరలో సీట్లు సాధించిన విద్యార్థులకు లాప్టాప్ లు ఇవ్వడము అదేవిధంగా ప్రతి సంవత్సరము ములుగు మండలం వెంకటాపూర్ మండలం అదే విధంగా వారి స్వగ్రామమైన దేవగిరిపట్నం ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు( 4 ప్రథమ,4 ద్వితీయ, 3 తృతీయ మొత్తం 11మంది విద్యార్థులు) ..ప్రథమ బహుమతి ..3000, ద్వితీయ బహుమతి ..2000/ మరియు తృతీయ బహుమతి ..1000/అవార్డుతో పాటు సర్టిఫికెట్లు మరియు పథకాలను.. అందించడం



ఇంకా ఐఐటి పోయినాక దేవేందర్ లో సీటు సాధించిన బండారుపల్లి మోడల్ స్కూల్ విద్యార్థికి లాప్ టాప్ బహుకరించడం అనేది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి జీవిత ఆశయాన్ని సాధించుటకు ఎంతగానో ఉపయోగ పడుతున్నదని, డిఎన్ఆర్ ట్రస్ట్ వారు గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్ మరియు వర్క్ బుక్స్ అందజేస్తూ ములుగులో గుణాత్మకమైన విద్యకు పునాదులు వేస్తూ ములుగును విద్యా వెలుగులతో నింపే విధంగా సేవలు అందించడం అభి నందనీయం అన్నారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ "ములుగు ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరియు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహించుటకు డిఎన్ఆర్ ట్రస్ట్ నిరంతరం వినూత్న కార్యక్రమాల ద్వారా ముందుకు వెళుతుందని, నూతన విద్యా విధానానికి అను గుణంగా గుణాత్మక విద్యకు అవసరమైనటువంటి విద్యా సంబంధ కార్యక్రమాల రూపకల్పన మరియు వాటిని పాఠశాల స్థాయిలో అమలు పరిచి ప్రతిభావంతులను ప్రోత్స హించుటకు నిరంతరం డిఎన్ఆర్ ట్రస్ట్ తన సేవలను అంది స్తుందని, ఇట్టి కార్యక్రమాలను సమర్ధ వంతంగా పాఠశాల స్థాయిలో నిర్వహించుటకు సహకరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి మరియు సమస్త పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు డిఎన్ఆర్ సభ్యులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పానిని గారితో పాటు ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు కాటం మల్లారెడ్డి, ఆర్వం రాజు, గొల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కందాలరామయ్య, గుండెబోయిన మల్లయ్య మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, సిఆర్పి లు, తల్లిదండ్రులు , అవార్డు గ్రహీతలు , యువకులు , మరియు విద్యాభి మానులు పాల్గొని డిఎన్ఆర్ ట్రస్ట్ వారి సేవలను కొనియాడారు.

## కాంగ్రెస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి

**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మన రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ ధనసరి అనసూయ సీతక్క గారి, మరియు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ సెక్రెటరీ ధనసరి సూర్య గారి మరియు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ గారి సూచనల ప్రకారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు ప్రమాణ స్వీకారోత్స వ కార్య క్రమానికి మన ములుగు జిల్లా యూత్ నాయకులు,ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్సార్ ఖాన్ గారు, ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి గారు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశ్విన్ రాథోడ్ మరియు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శులు దుర్గం బైరేష్, రుషికేశ్ రెడ్డి, కొర్ర అరుణ్ లాల్,అధికార ప్రతినిధి నేపాల్ రావు, జిల్లాలోని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ములుగు మండల యూత్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, గోవిందరావుపెట్ మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి, వెంకటాపూర్ మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు పవన్, నాంపల్లి సుమన్ , నరేష్ ,అర్జున్, సాయి, బండి రమేష్ తదితరులు యువజన నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.






## మధ్యాహ్నం కార్మికుల వేతనాలు వెంటనే విధుల చేయాలి

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపూరం),ప్రభాత వార్త**



ములుగ భోజన పథకం వంట బిల్లు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవిందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వెంకటాపురం మండల కమిటీ సమావేశం కుదుమల సమ్మక్క అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడారు. పాఠశాలలో వంటలు చేస్తున్న వంట కార్మికుల బతుకులు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. మార్కెట్ ధరలకు, ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు ఏమాత్రం పొంతన లేకపోవడం తో వంట కార్మికులు అప్పుల పాలు అవుచున్నారనీ అన్నారు.మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ 25 చెల్లించాలని కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.అప్పటి వరకు కోడిగుడ్లు విద్యార్థులకు అందించడం సాధ్యం కాదు అన్నారు. 24, సంవత్సరాల సర్వీసు ద్రుష్టా చిన్నా చితకా కారణాలతో వంట కార్మికులను తొలగించకుండా జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అల్పాహారం, బిల్లులు ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. అలాగే ఎలాంటి పారితోషికం లేకుండా రాగి జావ అందించడం సాధ్యం కాదు అన్నారు. అలాగే నెలల తరబడి వంట బిల్లులు, వేతనాలు రావడం లేదు అన్నారు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర నాయకు రాలు సీతామహలక్ష్మి,ఏఐటియుసి రాష్ట్ర నాయకులు సింగు నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుదుముల సమ్మక్క, నాయకులు పోదెం సమ్మక్క,వట్టం పార్వతి, చాగంటి నాగమణి, గొడాపాల నాగేశ్వరి,అన్నవేణ జ్యోతి,చిట్టెం మల్లమ్మ,భద్ది రామ లక్ష్మి,వాడం మధురవేణి, వేల్పుల తిరుపతమ్మ,పూసూరు రాధమ్మ ,ఏఐటియుసి నాయకులు పోదెం కొండయ్య, వేల్పుల మల్లఖార్జున పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

**విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో రాణించాలి**

**టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న**

**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయనీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో రాణించాలనీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు, భూక్య జంపన్న తెలిపారు. జిల్లా లోని ఏటూరునాగారం మండలం, కొండాయి గ్రామంలో శ్రీ గోవిందరాజులు,నాగులమ్మ, జాతర సందర్భంగా జరుగుతున్న మెగా వాలీబాల్ క్రీడా మహోత్సవాలకు ముఖ్య అతిథిగా భూక్య జంపన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు సంవత్సరాలు ఒక్కసారి జరుపుకునే వాలీబాల్ క్రీడా బృందానికి కృతజ్ఞతలు తెలిపి కొండాయి రాజీవ్ యూత్ టీమ్స్ కి టీ షర్ట్స్ అందించారు.అనంతరం శ్రీ గోవిందురాజులు,నాగులమ్మ,సారలమ్మ దేవతలను సందర్శించి దర్శనం చేసుకున్నారు. అనంతరం జంపన్న మాట్లాడుతూ యువత, విద్యార్థులు బాలభారత పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి గుర్తింపు పొంది, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపల్లి రాజు , పడిదల మహేందర్, మందసాగర్ , భూక్య రాజేష్, కుమార్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణంతో ట్రాఫిక్ జామ్

### నడిరోడ్డుపై నడవలేని పరిస్థితుల్లో విద్యార్థిని విద్యార్థులు

### గ్రామవాసులు మంగళవారం వస్తే ప్రమాదవు అంచున ప్రజలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామంలో మేడారం వెళ్లే రోడ్డులో మద్యం దుకాణం ఉండడం వలన రామాలయ గుడి నుండి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, పసర జిల్లా పరిషత్ పాఠశాల వరకు వాహనదారులు రోడ్డుకు ఇరువైపులా నిలపడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మద్యం దుకాణం వలన ట్రాఫిక్ జామ అవడంతో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నడవాలన్నా వాహనాలు నడపాలన్న అతిక్లిష్టమైన పరిస్థితులు గ్రామ ప్రజలకు ఎదురుకుంటున్నారు. మేడారం రోడ్డుకు పోయే రహదారిలో మద్యం దుకాణం ఉండడం వల్ల ఎన్నో సమస్యలు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఉదయం 10 గంటలకు మద్యం దుకాణాలు తెరిచినప్పటినుండి రాత్రి పది అయ్యే వరకు మద్యం దుకాణం తీసి ఉండడం వల్ల మద్యం దుకాణం వచ్చిపోయే మద్యం ప్రియులు రోడ్డ పక్కనే వారి వాహనాలు ఆపడం వల్ల మేడారం పోయే భక్తులు కూడా వారి వాహనాలు దుకాణాల ముందు ఆపడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుండడం వలన కాలినడకన పోయే గ్రామ ప్రజలకు గాని వారి వారి పనుల నిమిత్తం వాహనాల మీద పోయే ప్రజలకు గాని మద్యం దుకాణాలకు సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు కూడ మద్యం షాపుల మధ్య నుండి నడవాలంటే అందరూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం పాఠశాల నుండి పిల్లలను వదిలిపెట్టే సమయానికి మద్యం దుకాణం ముందు మద్యం ప్రియులు బారులు తీరి ఉండడం వలన మద్యం దుకాణం వైపు పిల్లల ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంటుందని గ్రామ ప్రజలు,పిల్లల తల్లిదండ్రులు అనుకుంటున్నారు. నిత్యం గ్రామ ప్రజలతో, మేడారం కి వెళ్లే భక్తులతో ,చదువుకోడానికి వెళ్లే విద్యార్థిని విద్యార్థులతో రద్దీగా ఉండే ఈ మేడారం రహదారి వెంట మద్యం దుకాణం తీసివేస్తేనే బాగుంటదని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఇకనైనా అధికారులు ఆలోచించి చదువుకునే పిల్లలు మద్యం దుకాణం వైపు ఆకర్షితులు కాకుండా,మద్యం షాపు దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# కొమురవెల్లి మల్లన్న ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన... మంత్రి సీతక్క

*ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



:ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఈనెల 26 మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి మల్లన్న ఆలయ నిర్మాణ కమిటీ వ్యవస్థాపకులు గోగు మల్లయ్య జ్యోతి కొమురవేల్లి మల్లన్న పట్నాలు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఉత్సవాల గోడ పత్రికలను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, మాజీ జెడ్పిటిసి నామకరం చందు గాంధీ, నాయకులు జాడి రాంబాబు, ఖలీల్, వావిలాల నరసింహారావు, వావిలాల చిన్న ఎల్లయ్య, గద్దల నవీన్, ఎండి అప్సర్, సర్వా ఆక్షిత్, పోలబోయిన గోపాల్, సాయి, గంపల శివకుమార్, గద్దల నవీన్,రమేష్, ముతేష్, హనుమంతు, గౌస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్



**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** పెత్తందార్ల పాలన కారణంగా యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారని శ్రీకాంత్ అన్నారు. దేశంలో వారసత్వ రాజకీయాలు పెరిగిపోవడంతో అనేక పార్టీలు కుటుంబ పాలన సాగిస్తున్నా యని పేర్కొన్నారు. చట్టసభల్లో పేదలకు రాజ్యాధికారం రావాలని ఆకాంక్షించారు. యువత రాజకీయాల్లోకి రావాలంటే ఎన్నికల్లో ఖర్చు చేయడానికి ఎన్ని కోట్లు ఉన్నాయో చెప్పాలని అడుగుతున్నారు. అని తెలిపారు. ఎవరి వారసత్వానికి చెందిన వారు.. ఏ కులంవారు అని అర్హతగా నిర్ణయించి సీట్లు ఖరారు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత పూర్తిగా తగ్గిపోయిందని, తెలంగాణలో స్థానమే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఒక పార్టీ ఈ విధానాన్ని అనుసరించడం దురదృష్టకరమని ఆవేదన చెందారు. అమెరికాలో, కెన్యాలో క్షేత్రస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగిన యువ నాయకుడే అధ్యక్షుడు అయ్యాడని అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో యువత క్షేత్రస్థాయి గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి గెలుపొంది అంచలంచలుగా ఎదిగి రాజ్యాంగ అధికారం చేజిక్కించుకోవాలని కోరారు. యువత పాలకులకు పల్లకి మోసే బోయీలు కాకూడదని అన్నారు. స్థానిక సంస్థల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలుగా యువత ముందుకు రావాలని కోరారు. గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే స్థానిక పాలకులకు రాజ్యాధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన నిధులు సగభాగం గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉన్నా, అది జరగని కారణంగా గ్రామాలు ఇంకా వెనుకబాటుకు గురయ్యాని చెప్పారు. యువత తమ హక్కుల కోసం పోరాటం సాగించాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న పస్రా పోలీసులు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

పసర గ్రామానికి చెందిన బొల్లా అశోక్ కిరాణం షాప్ బుధవారం నాడు షార్ట్ సర్క్యూట్ జరగడం వలన సుమారుగా 10 లక్షల విలువగల కిరాణం సామాను కాలిపోయినది. అయ్యో మాయ పరిస్థితిలో ఉన్న బాధ్యత కుటుంబాన్ని మేము ఉన్నామంటూ పసర పోలీస్ శాఖ ముందుకు వచ్చిన దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను పసర ఎస్ ఐ కమలాకర్ వారి సిబ్బందితో కలిసి పరామర్శించి వారి దీన స్థితిని చూసి మనసు చలించి 5 వేల రూపాయలు, 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు వంట సమగ్రని అందజేశారు. పసర పోలీసులు మానవత్వం చాటుకున్నారు. పస్రా ఎస్సై. కమలాకర్ మాట్లాడుతూ ఎవరైనా దాతలు ఉంటే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆదుకోగలరని పసర ఎస్.ఐ. కోరారు.పసర గ్రామ ప్రజలు పోలీస్ శాఖ వారిని వారు చేసిన సహాయాన్ని చూసి గ్రామ ప్రజలు అభినందించారు.

# జడ్జి పై దాడి అమానుషం

### నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ములుగు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మసరగాని వినయ్ కుమార్

**ములుగు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కోర్టులో అదనపు జిల్లా జడ్జిపై కొంతమంది దాడి చేయడం అమానుషమని భారసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు మసరగానీ వినయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి కన్నోజు సునీల్ కుమార్ ఖండించారు. ఇలాంటి సంఘటనలతో న్యాయ వాదులు మరియు న్యాయవ్యవస్థ సభ్యులలో భయం మరియు అబద్ధత వాతావరణ సృష్టించడం జరుగుతుందని ఇది సరైనది కాదని వారు అన్నారు. కోర్టు కాంప్లెక్స్ లో పనిచేసే వారందరికీ భద్రతను నిర్ధారించడానికి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇలాంటి హంసాత్మక చర్యలు మరోసారి దొరకకుండా ఉండేందుకు నిరసనగా 14వ తేదీన విధులకు దూరంగా ఉండాలని తీర్మానం చేసినట్లు వారు పేర్కొన్నారు.

# ఏటూరునాగారం వార్త

# మేడారంలో దొంగలు హల్ చల్

### మహిళ భక్తురాలు మెడలో బంగారు గొలుచు అపహరన,,

**తాడ్వాయి ప్రభాతవార్త( 14ఫిబ్రవరి)**



మేడారంలో భక్తుల రద్దీ పెరిగింది. ఇదే అదునుగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతు హల్ చెల్ చేస్తున్నారు. దేవతలకు మొక్కులు ఇస్తున్న క్రమంలో గద్దెలపై చొరబడిన దొంగలు మహిళ మెడలో బంగారు గొలుసును అపహరించెను. గ్రహించిన మహిళ కేకలువెస్తు గద్దెలవద్ద రోదించసాగింది.లబో ,దిబోమని అరవసాగింది.గద్దెలపై విధుల్లో ఉన్న కానిస్టేబుల్స్ గాలిరాజు, మధులు ఈవిషయాన్ని గ్రహించారు. ఆ మందిలో ఇబ్బంది అయినప్పటికి దొంగల వెంట పడి పట్టుకున్నారు. రనాలుగు తులాల పుస్తెలతాడుని ఆ మహిళకు అప్పగించారు,ఆ మహిళ ఎంతో సంతోస పడి ఆఇద్దరు పోలీసులను కౌగిలించుకును నాబిడ్డలు తల్లిరుణం తీర్చుకున్నారని ఆ నంద పడింది పర్వతగిరి మండలం రోల్ కల్ గ్రామం నుంచి కుటుంబంతో మేడారం వచ్చినట్లు తెలిపింది. కానిస్టెబుల్లను అభినందించిన ఎస్పీ!! ఖ ఇద్దరు కానిస్టేబుల్లను ఎస్పీ అభినందించారు. గాలిరాజు,మధు అనే ఇద్దరిని మేడారంలో అభినందించడం సంచలన మైంది. పోలీసుశాఖలో ఈవిషయం హల్ చల్ అయింది.గద్దెలపై విదుల్లో ఉన్న ఆఇద్దరు కనిస్టేబుల్స్ చాక చక్యంగా వ్యవహరించారు. భక్తులరద్దీ బాగాఉండటం కష్టంగా ఉంటుంది. అయినప్పటికి సాహసం చేసి దొంగలను పట్టుకుని కమాండ్ కంట్రోల్ రూంకు తీసుకొచ్చారు.గొలుసు పోగొట్టుకున్న ఆమహిళను పిలిచి బంగారు పుస్తెల తాడును అప్పగించారు. మేడారంలో చోరికి పాల్పడిన అ ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. జాతరలో ఇంకెంతమంది ఉన్నారో,,,? ఖ జాతరలో ఇంకెంత మంది దొంగలు ఉన్నారో? అనెసందేహాలు వస్తున్నాయి. బంగారు గొలుసులు, పిక్ పాకెట్లు కొట్టేస్తు ఇద్దరు దొంగలు పోలీసులకు పట్టుబడ్డారో అంటె జాతరలో ఇంకెంత మందిఉన్నారో అనేదిప్రశ్నార్ధకంగా మారింది. పోలీసుల నిఘబాగాపెంచితేనె దొంగలబెడద జగ్గను అంటున్నారు.

# అందరి సాకారంతో జాతర విజయవంతం,,,!!

### దేవతలకు కలెక్టర్ మొక్కులు సమ్మక్క సారలమ్మ దీవెనలు అందరికి ఉఆదాలె..

**తాడ్వాయి,,ప్రభాతవార్త(14ఫిబ్రవరి)** అందరి సాకారంతో మినిమేడారం



విజయవంతం అయిందని కలెక్టర్ దివాకర్ టి,ఎస్ అన్నారు. మేడారం లోని ఐటిడిఏ క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని తెలిపారు. మీడియా మిత్రులు మండల స్థాయినుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాల వ్యాప్తంగా మినిజాతర విజయ వంతానికి ఎంతో కృషిచేసినందుకు మీడియా మిత్రులకు అభినందనలు తెలిపారు. అన్నిశాఖల అధికారుల కృషి మరువలేనిదని కలెక్టర్ అభినందించారు. తొమ్మిదిశాఖల ద్వారాచేపట్టిన పనులు సకాలంలో అందించారు .భక్తులకు ఏలోటు రానివ్వకుండా మాశారని అదేగొప్పతనమని అన్నారు.మినిజాతర సమీపించడం పనులు పూర్తి కాకపోవడంతో ఓఅలజడి అనేది నెలకొని ఉందన్నారు. కాని అధికారులు భాధ్యతగా చేయడం మూలంగా విజయ వంతం అయిందని తెలిపారు .ఆనంతరం సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈ వొ రాజెందర్, డి,ఆర్ డి పీ డి జగన్, తహశీల్దార్ రవీందర్, డిపిఒ ఆర్ ఓ రఫీక్ ,ఎం ఐ డీ ఈ సదయ్య తదితరులు పూజారులు, డోలివాయిద్య కళాకారులు

## పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరితగతిలో పూర్తిచేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి.ఎం.శ్రీ, సమగ్ర శిక్ష పథకాల అమలు తీరుపై హైదరాబాద్ నుండి పాఠశాల విద్య డైరెక్టర్ నర్సింహారెడ్డి తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ యోగిత రాణా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష సంబంధిత పాఠశాలల విద్యాశాఖ అధికారులు తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పి.ఎం.శ్రీ క్రింద ఎంపిక చేయబడిన 15 పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేయబడిన నిధులు, అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు సమగ్రంగా నిర్వహించడానికి సమగ్ర శిక్ష క్రింద కేటాయించిన నిధులు, వాటి వినియోగం పై పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ యోగిత రాణా అధికారులను ఆదేశించగా పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వివిధ పనులను మంజూరు చేయడం జరిగిందని, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నామన్నారు. పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి నివేది కఅందజేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రగతి వేగవంతం గా ఉండాలని, సోలార్ ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రీనరి కొరకు మొక్కలు నాటించాలని, ఫుడ్‌కోర్ట్ ఏర్పాటు చేసి కూరగాయల పెంపకం చేపట్టాలన్నారు. పాఠశాల తలుపులు, కిటికీ తలుపులు మరమ్మత్తు చేయించాలన్నారు. హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజ్ఞానాన్ని అందించేందుకు విద్యార్థులతో చరిత్రాత్మక ప్రదేశాలు, ప్రాజెక్టులు, ఉన్నత విద్యాలయాలను సందర్శింప చేయాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్లో జిల్లా విద్యాశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 16నుంచి 28 వరకు మరోసారి కులగణన సర్వే

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారికోసం మరోసారి సర్వే నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల16 నుంచి 28వరకు సర్వేను నిర్వహిస్తామని, ఇందుకు గాను టోల్ ఫ్రీ నెంబర్ 9052308621కి ఫోన్ చేయవచ్చని, ప్రజాపాలన సేవా కేంద్రాలు, అలాగే ఆన్‌లైన్‌లో ఫారంను డౌన్‌లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తివివరాలను ఇవ్వాలని కోరారు.



## ఉపాధిహామి పనులు పారదర్శకంగా జరగాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పనులు పారదర్శకంగా జరగాలని డిఆర్‌డీవో పీడి కౌసల్యదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం 16వ విడుత సామాజిక తనిఖి ఇన్ హౌస్ ప్రజా వేదిక కార్యక్రమం



జరిగింది. ఈ సందర్భంగా ఏప్రిల్ 1- 2023 నుంచి మార్చి 31 2024 వరకు ఐదుకోట్ల పనులు జరిగాయన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలకు అత్యధికంగా డబ్బులు పొందే విధంగా పనులు కల్పించాలన్నారు. ప్రతి కుటుంబం వంద రోజులు పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనిచేయాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో పనులు ఎంపిక చేసుకొని ప్రతి ఒక్కరికి పనులు కల్పించే విధంగా చేయాలన్నారు. జాబ్‌ద కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా.లెక్కల అరుందతి, పీఆర్‌ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపీవో శ్రీనివాస్, పుష్పలత, ఈసీ రాజు, మాధవి, సురేష్, మౌనిక, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, సంతోష్‌కుమార్, కొండాయిల్‌రెడ్డి, వైనాల యాదగిరి, దిలిప్‌కుమార్, నూనె వేణు ప్రసాద్, రాజేంద్రప్రసాద్, అనిల్‌కుమార్, బాలునాయక్, ఎస్‌కే.యాస్మిన్, కవిత, రజిత, రజిని, సతీష్‌కుమార్, శశిదర్, శివకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొసవాడలో విద్యుత్ దీపాల ఏర్పాటు

### -వార్త కథనానికి స్పందన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని కొసవాడలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వీదిదీపాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 13న మూతపడిన వాటర్ ప్లాంట్ వెలగని వీధిదీపాలు అంటూ వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీ వెంటనే స్పందించింది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది వీది దీపాలను ఏర్పాటు చేశారు. కొన్ని నెలల తర్వాత కొసవాడలో వీది దీపాలు వెలుగడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాగే మూతపడిన వాటర్ ప్లాంట్‌ను సైతం తిరిగి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.





వార్త

13 Feb 2025 - Page 3

మూతపడిన వాటర్ ప్లాంట్... వెలగని వీదిదీపాలు

చెన్నారావుపేట కొసవాడలో నెలకొన్న సమస్యలు

ఇబ్బంది పడుతున్న స్థానికులు

పట్టించుకోని అధికారులు

## కాల్వకు తూములు ఏర్పాటు చేయాలని రైతుల వినతి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఎస్సారెస్పి కాల్వకు తూములు ఏర్పాటు చేయాలని మండలంలోని ఎల్లాయిగూడెం రెవిన్యూ గ్రామ శివారు పరిధిలోని రైతులు అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ మేరకు పలు గ్రామాల రైతులు శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు నీటిపారుదల శాఖ అధికారులకు, మరికొంత మందికి వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ముతండా, బోడమాణిక్యతంగా, పదహారుచింతల్‌తండా గ్రామాల పరిధిలోకి ఎస్సారిస్పి కాల్వల నీళ్లు రావడం లేదన్నారు. సమీపంలోని పెద్ద కెనాల్ జల్లి రెవిన్యూ పరిధిలో చిన్న కాల్వలు కలిగి ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 1200 ఎకరాల విస్తీర్ణం ఉందన్నారు. సాగునీరు లేక భూములు కొన్ని నిరుపయోగంగా ఉండటమే కాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించాలని వారు వేడుకున్నారు. బాపునగర్ పరిధిలో ఒక తూము, మాధవనగర్ కాలని చిన్న కాల్వకు మరో తూము, నెంబర్ -3కాలని వద్ద మరో తూవ ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో స్థానికులు తిప్ప లక్ష్మణ్, మహబూబ్‌సింగ్, కొమురయ్య, మంచోజు వెంకటేశ్వర్లు, చిప్ప ఈశ్వర్, మోహన్‌నాయక్, జినుకల కనుకమల్లు, ప్రభాకర్, కుమారస్వామి, బాబు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## బాలుర హాస్టల్‌లో ఉచిత వైద్య శిబిరం

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

పట్టణంలోని నెక్కొండ రోడ్డు బాలుర వసతి గృహంలో బాంజిపేట పిహెచ్‌ఎస్‌పి పరిధిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శ్రావణ్ పలువురు విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని భోజనానికి ముందు చేతులను శుభ్రపరుచుకోవాలని, అదేవిధంగా ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. క్రమశిక్షణతో చదువుకున్నట్లే ఆరోగ్యాన్ని సైతం కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మల్లారెడ్డి, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై దాడులు

నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించిన సంఘటన మండలంలోని మహబూబ్‌నాయక్ తండాలో శుక్రవారం నెలకొంది. నమ్మదగిని సమాచారం మేరకు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు నెక్కొండ ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. అందులో భూక్య సరోజ వైఫ్ ఆఫ్ ఏలీయా ఇంటి దగ్గర దాదాపుగా 1000 లీటర్ల పానకం, 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని పానకం ధ్వంసం చేయడం, అదేవిధంగా భూక్య వాలి గృహంలో 500 లీటర్ల పానకం ధ్వంసం చేసి పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఇద్దరిపైన కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అక్బర్, రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# కులమతాంతర వివాహితులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

### కే వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

కుల మతాంతర వివాహితులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శుక్రవారం ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కే,వి,పీ, ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహాల ఆత్మీయ సమ్మేళన సభను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఒరుగంటి సాంబయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయం లో నిర్వహించారు, ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ ఈ భారత దేశంలో మాత్రమే ఉందని ఈ దేశంలో ఏ దిక్కు నిలబడి చూసినా మన కంటికి కనబడేది కులం అని, కులం పునాదులపై ఒక జాతిని గాని ఒక నీతిని గాని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అప్పుడే చెప్పారని అన్నారు. క్యాన్సర్ జబ్బు కంటే అతి భయంకరమైన ఈ కుల వ్యవస్థ ఈ దేశంలో అంతం కావాలంటే కుల మతాంతర వివాహాలు చేసుకుని రక్తసంకరీకరణ ద్వారా కొంతమేరకు ఈ భయంకరమైన నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను తగ్గించవచ్చని తెలిపారు. అందుకే కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించి స్వయంగా తాను కూడా కుల మతాంతర వివాహం చేసుకున్నానని అన్నారు. నేడు కుల వ్యవస్థ జడలు విప్పుకొని తన వికృత ఆనందం కోసం చిన్న కులాలపై దాడులు దౌర్జన్యాలు చేస్తుందని, మహిళలపై అత్యాచారాలు, హత్యలు అనేక రేట్లు పెరిగిపోయాయని, ముఖ్యంగా కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలను అంగీకరించని కుటుంబాలు వారిని వెంటాడి దారుణంగా హతమారుస్తున్నారని, కొందరు కుల పిచ్చి గాళ్లు సొంత బిడ్డలను కూడా పరువు హత్యలతో కాటికి పంపుతున్న ఈ రోజుల్లో కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం రక్షణ చట్టం ఏర్పాటు చేసి అలాంటి దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని, ప్రేమ వివాహం చేసుకున్న ఇరు కుటుంబాల వారికి కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి నెల చివరి రోజున అన్ని గ్రామాలలో కుల వ్యవస్థ అంతమందించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుల మతాంతర వివాహితులకు ప్రోత్సాహకంగా 2.50 లక్షల రూపాయలను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి దరఖాస్తు దారులకు వెంటనే నిధులు విడుదల చేసి వారికి నగదు ప్రోత్సాహకాలు అందించి వారిని ఆదుకోవాలని, విద్య, ఉద్యోగాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి అన్ని రకాల సౌకర్యాలు సంక్షేమ పథకాలు మొదటిగా కుల మతాంతర వివాహాలు చేసుకున్న వారికే కేటాయించాలని, కుల మతాంతర వివాహితుల సంక్షేమం కోసం ఈ దేశంలో కుల మత అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు, ఈ ఆత్మీయ సమ్మేళనంలో కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ముడుసు నారాయణ, అధ్యక్షులు, ఇస్లావత్ రవీందర్ మాట్లాడారు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్, జిల్లా నాయకులు రేణుకుంట్ల చందర్, ఆలకుంట మల్లయ్య, ఎనగందుల మనోహర్, కులమతార వివాహితులు గుర్రం రోజా రమేష్, బొక్కల ప్రదీప భువన్ కుమార్, తుపాకుల మమత సుధాకర్, మేకల ఉదయ రేఖ అరవింద్, బచ్చలి నవనీత నవీన్, సుంచు సంపూర్ణ సుమంత్ పాల్గొన్నారు,



## విధి నిర్వహణలో ఒత్తిళ్లు సహజం సమస్య వుంటే మీ శ్రేయోభిలాషులకు తెలియజేయండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

విధి నిర్వహణలో గాని లేదా ఏ్కదెనా వ్యక్తిగత సమస్యలతో పోలీసులు ఒత్తిళ్లకు గురౌవుతే మీ శ్రేయోభిలాషులకు లేదా మీ స్నేహితులకు తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గోన్న ఈ సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని. కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసి ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని. ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని. ఒత్తిళ్ల అధిగమించేందుకుగాను రోజు కొద్ది సేపు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని, మీ భావాలను ఇతరులతో పంచుకోండి, ఆరోగ్యకరమైన అహారపు అలవాట్లు చేసుకోవడంతో పాటు, ఆరోగ్యానికి హానీ కలిగించే అలవాట్లకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులకు సూచించారు. అంతకుముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా.జ్యోతి, స్వరూప, బెన్సన్లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్,మధసూధన్,నాగయ్య,అనంతయ్య, ఏఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐలు,ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.






## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి రైతులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 14, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి రైతులు తమ భూములు అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య



శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి గ్రీన్ ఫిల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి భూ సేకరణ కొరకు సంగ్నె గ్రామానికి చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రాజ్ కుమార్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పదార్థాలపైఅవగాహన కల్పించిన పోలీస్

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

ముల్కనూర్ కళాశాల విద్యార్థులకు నిషేధిత పదార్థాలపై ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు అవగాహన కల్పించారు. శుక్రవారం రోజున వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ జూ ఆదేశాల మేరకు ముల్కనూర్ ఎస్సై సాయి బాబు ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళాబృందం ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ నిషేధిత పదార్థాలైన అంబర్ ,గుట్కా, గంజా, సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాల గూర్చి, 100 కాల్, షీ టీమ్స్, అవగాహన కల్పిస్తూ, సైబర్ హెల్ప్ లైన్ అయినా 1930 సమాచారం అందించాలని, నిషేధితపదార్థాలు అమ్మిన ,సేవించిన, కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అవగాహన కల్పించిన అంశాలపై పాటల రూపంలో కళాబృందం



విద్యార్థుల ను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏఎస్ఐ సంపత్ కళాబృంద ఇంచార్జ్ ఏఎస్ఐ నాగమణి, కానిస్టేబుల్స్ విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, హోంగార్డ్ శ్రీనివాస్, నారాయణ, విక్రం రాజు, చిరంజీవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చూడడానికి యువ దంపతులే ... కాని చేసేది గంజాయి వ్యాపారం

### గంజాయితో పోలీసులకు పట్టుబడిన ఒడిషా దంపతులు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

చూడటానికి వారు ఉన్నత కుటుంబాలకు చెందిన దంపతులుగా కనిపిస్తూ దొంగ చాటుగా గంజాయి వ్యాపారం చేస్తున్నారు... గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన కిలాడీ దంపతులను వరంగల్ మీల్స్కాలనీ, డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు మరియు రైల్వే ప్రొటేక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. ఈ ఘరానా దంపతుల నుండి సుమారు 6లక్షల రూపాయల విలువ గల 24కిలోల గంజాయి ప్యాకేట్లతో పాటు రెండు సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి మీల్స్కాలనీ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఇన్స్పెక్టర్ వెంకటరత్నం వివరాలను వెల్లడించారు . ఒడిషా రాష్ట్రానికి చెందిన గొగి శంకర్ దాస్ (39), పూర్ణిమ గొగిదాస్ (30) వీరూ ఇరువురు భార్యభర్తలు ప్రస్తుతం ఈ దంపతులు గుజరాత్ రాష్ట్రం సూరత్లో నివాసం వుంటున్నారు. కిలాడీ దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ దంప తులు గంజాయిని ఒడిషా నుండి తీసుకవచ్చి సూరత్లో విక్రయించడం ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనుకున్నారు. దీనితో నిందితులు గతంలో ఒడిషాలో పరిచయం వున్న ప్రదీప్ అనే గంజాయి స్మగ్లర్ల వద్ద ఈ దంపతులు గంజాయిని కోనుగోలు చేసి రహస్యంగా బ్యాగుల్లో భద్రపర్చి రైలు ద్వారా ముంబాయి మీదుగా సూరత్కు తరలించేవారు. ఇదే తరహాలో కిలాడీ దంపతులు పలుమార్లు గంజాయిని సూరత్కు తరలించారు. ఇదే తరహాలో నిందితులు శుక్రవారం మధాహ్నం కోనార్క్ ఎక్స్ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడుతామనే భయంతో నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్లో దిగి మరోమార్గంలో ముంబాయి వేళ్ళేందుకు మూడువ ప్లాట్ఫారం నుండి బయటికి పోయేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో డ్రగ్స్ కంట్రోల్ టీంతో కల్సి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మీల్స్కాలనీ ఎస్.ఐ సురేష్ నిందితులను అనుమానంతో అదుపులోకి తీసుకోని తనీఖీ చేయగా వారి బ్యాగుల్లో గంజాయిని గుర్తించిన పోలీసులు దంపతులను అరెస్టు చేసిన పోలీస్ స్టేషన్కు తరలించారని మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు...



# ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

## - 89మంది విద్యార్థుల గైర్హాజర్

## - 1132మంది విద్యార్థుల హాజరు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లాలో 12వరోజు శుక్రవారం స్పెల్ 3 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలో జరిగిన మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 1132మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 701మంది విద్యార్థులకు గాను 67మంది విద్యార్థులు గైర్హజరు కాగా, 520మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 520మంది విద్యార్థులకు గాను 22మంది విద్యార్థులు గైరాజరు కాగా, 498మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండుసెషన్‌లలో కలిపి 1221మంది విద్యార్థులకు గాను 89మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 1132మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని గాయత్రి కళాశాల పరీక్షాకేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ దేవరుప్పుల, కొడకండ్ల పరీక్షాకేంద్రాలను సందర్శించగా, ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

# గంజాయి పట్టుకున్న పాలకుర్తి పోలీసులు

*పాలకుర్తి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను పాలకుర్తి పోలీసులు శుక్రవార్ర పట్టుకున్నారు. వివరాలను సీఐ మహేందర్ రెడ్డి మీడియాకు తెలిపారు. పాలకుర్తిలోని ఆర్టీసీ బస్టాండ్ బస్టాండ్ సెంటర్లో




మూడు రోజుల క్రితం బ్యాగులతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించామన్నారు. పోలీసులు వారిని పట్టుకుని విచారించగా మహారాష్ట్రకు చెందిన వ్యక్తులుగా తెలియజేశారన్నారు. వారు ఒరిస్సా నుండి గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్ర కు తరలిస్తున్నారని, వరంగల్ లో పోలీసుల తనిఖీలు ఎక్కువగా ఉండటంతో పాలకుర్తి మీదగా హైదరాబాద్‌కు వెళ్లే క్రమంలో పట్టుబడ్డారన్నారు. 32 కేజీల గంజాయి,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సిఐ తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.7.50 లక్షల వరకు ఉంటుందన్నారు. ఎస్సైలు పవన్ కుమార్, అహ్మద్, సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

పుల్వామా అమరవీరులకు తెలంగాణ పార మిలటరీ ఎంప్లాయిస్ సొసైటీ జనగామ జిల్లా అధ్యక్షులు, డాక్టర్ కల్నల్ భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ కల్నల్ భిక్షపతి ఆధ్వర్యంలో నలభైమంది జవానులు ఈరోజు అమరులైన సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కునుంచి చౌరస్తాలోని పోలీసు అమరవీరుల స్థూపం వరకు బ్యానర్, క్యాండిల్స్ పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరులకు బ్లాక్‌డే సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమరజవానులకు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల సత్యం, జనగామ జిల్లా పారామిలటరీ సొసైటీ సైనికులు, యువకులు, వివిధ కళాశాలల విద్యార్థినిలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యలపై పోరాటం చేయగల వ్యక్తి సర్వోత్తమ్‌రెడ్డి

*నర్మెట, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

ఉమ్మడి వరంగల్, నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ కోరారు. ఎన్నికల



ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం చేయగల వ్యక్తి సర్వోత్తమ్‌రెడ్డి అని ఆయనను మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండలశాఖ అధ్యక్షుడు రంగు మురళి, జనగామ అసెంబ్లీ ప్రభారి రాజమౌళి గౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ శశిధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దేవరాయ ఎల్లయ్య, జిల్లా నాయకులు పెద్ద జగదీష్, నవీన్ రెడ్డి, రాపాక బుచ్చిరెడ్డి, అనిల్ కృష్ణమూర్తి, బైరగోని ఆంజనేయులు, బాలకృష్ణ, సందీప్, ఆంజనేయులు, బిజెపి దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎడ్ల మధుసూదన్‌రెడ్డి విరాళం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

పెద్దమ్మ తల్లి గుడికి ఎడ్ల మధుసూదన్ రెడ్డి విరాళంఎడ్ల మధుసూదన్



రెడ్డి విరాళం అందించారు. బచ్చన్నపేట మండలంలోని గంగాపూరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పెద్దమ్మ తల్లి గుడికి ఎడ్ల మధుసూదన్ రెడ్డి 20వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పిట్టల నర్సింలు, పిట్టల సాయికుమార్, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, పిట్టల శ్యామ్ ,పిట్టల మల్లయ్య, పిట్టల అన్వేష్ పాల్గొన్నారు.

# కేసిరెడ్డిపల్లిలోని పెద్దమ్మగుడి నిర్మాణానికి విరాళం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లెలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇమ్మడి జితేందర్ రెడ్డి రూ.30వేలు విరాళంగా అందించారు. ఈసందర్భంగా



వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని కేసిరెడ్డిపల్లెలో ముద్దిరాజుల పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి ఇమ్మడి జితేందర్ రెడ్డి విరాళం అందించారు. ముద్ది రాజుల సంఘం అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే ఆదేశాలమేరకు అమ లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాపర్తి హరిప్రసాద్ పాల్గొన్నారు

# రూ.31వేలు విరాళం అందించిన జిల్లెల్ల దయాకర్‌రెడ్డి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

ముదిరాజుల కులదైవం అయినపెద్దమ్మ తల్లి గుడికి విరాళం జిల్లెల్ల దయాకర్‌రెడ్డి అందించారు. బచ్చన్నపేట మండలంలోని గంగాపూరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పెద్దమ్మ తల్లి గుడికి జిల్లెల్ల దయాకర్ రెడ్డి రూ.31,500 విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పిట్టల నర్సింలు, పిట్టల సాయికుమార్, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, పిట్టల శ్యామ్, పిట్టల మల్లయ్య, పిట్టల అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఆర్థికసాయం అందచేత

*తరిగొప్పుల, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని అంకుషాపురం గ్రామానికి చెందిన నార్లపురం వీరస్వామి కొడుకు శ్రీకాంత్ మరణించిన విషయం తెలుసుకున్న



కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు బైకాని బాలరాజు యాదవ్, బైకానీ లచ్చమ్మ కొమురయ్య ట్రస్ట్, అమ్మ నాన్న ఫౌండేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామశాఖ ఆధ్వర్యంలో దహన సంస్కారాల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ శాఖ, సీనియర్ నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ డైరీని మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, రాష్ట్ర యువజన నాయకులు గూడ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని రాబోవుకాలనీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడుతుందని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కొమురవెల్లి దేవాలయ డైరెక్టర్ కావటి రాజయ్య, జిల్లా యువజన నాయకులు లోకుంట్ల సృజన్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ముక్క పరశురాములు, జిల్లా నాయకులు కొర్ర రాజేందర్, గుండె జోసెఫ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గాదెకుమార్, యామాంకి కృష్ణ, నరేందర్‌రెడ్డి, తిప్పారపు బాబురావు, మాచర్ల శ్రీనివాస్, మద్దూరి సురేష్, ఇమ్మడిశెట్టి రఘురాం, ఎండి.రంజాన్, మార్కల మహేందర్, దుబ్బాక నర్సింహులు, ముప్పుడి యాదగిరి, చాట్ల ఆంజనేయులు, వల్లెపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిటిసి స్థానాలు పెంచాలి

### -బిఆర్ఎస్ మండల కమిటీ డిమాండ్

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

గురిజాల మరియు ఇటుకాలపల్లి ఎంపీటీసీ స్థానాలను పెంచాలని బిఆర్ఎస్ మండల కమిటీ డిమాండ్ చేశారు.శుక్రవారం నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఎంపీటీసీల ఓటరు లిస్ట్ ప్రకారం బాంజీపేట 1796ఓట్లు,



చంద్రయ్యపల్లి 1909ఓట్లు, రాజుపేట 2025ఓట్లు, లక్నేపల్లి 2547ఓట్లు, కమ్మపల్లి 2813ఓట్లు, ఇటుకాలపల్లి 4904ఓట్లు, గురిజాల 602 ఓట్లుగా విభజించారని ఈ యొక్క ఎంపీటీసీలలో గురిజాల అదేవిధంగా ఇటుకాలపల్లి స్థానాలు ఓట్ల పరంగా చాలా పెద్దగా ఉన్నాయని ఆ యొక్క ఎంపీటీసీ స్థానాలను ఒక్కొక్క దానిని రెండు ఎంపీటీసీలు చేయాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎంపీటీసీలకు అభివృద్ధికి ఆటంకం కలిగే అవకాశం ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం కోసం ఎంపీటీసీలను ఒక్కొక్క దాన్ని రెండుగా విభజించాలని తెలిపారు.అధికారులు అప్రజాస్వామికంగా ఎంపీటీసీల విభజన చేశారని దానిని మరల పునఃపరిశీలన చేసి విభజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మోతే పద్మనాభ రెడ్డి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, పుప్పాల భిమయ్య, దార రాజేందర్, పాశికంటి శంకర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్లో భవన నిర్మాణ పనులు చేపట్టాలి

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఎస్సీ బాలికల హాస్టల్లో భవన నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్డీఓ ఆఫీస్‌లో డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీధర్, ఐఎఎస్‌కు ఏబిఎస్ఎఫ్



డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం కాలం నుండి సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహంలో చదువుతున్న విద్యార్థినిలు ఇరువైనా అద్దె భవన్లో ఉంటూ కాలలం వెలదీసే పరిస్థితి నెలకొందని అన్నారు.విద్యార్థులు చదువుకునేందుకు కిలోమీటర్ దూరం వచ్చి విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని అన్నారు.కావున ప్రభుత్వం సాంఘీక సంక్షేమ అధికారులు తక్షణమే స్పందించి ఎస్సీ బాలికల భవన నిర్మాణ పనులు ప్రారంభించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వినయ్, ప్రశాంత్, వినీత్, ప్రమోద్, రఘు, విష్ణు, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు నెక్కొండ ఎస్ఐ మహేందర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని సాయిరెడ్డిపల్లిలో పెట్రోలింగ్ చేస్తుండగా ప్రభుత్వం నిషేదించిన ఇసుకను పర్వతగిరికి చెందిన దాసరి సారయ్య అనే వ్యక్తి ట్రాక్ డ్రైర్‌గా ఉండి లేబర్తి వాటు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తీసుకువస్తుండగా అతనిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా ట్రాకర్‌ను సీజ్ చేసి కోర్టులో సబ్మిట్ చేశారు.

## కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని,ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో ఫిబ్రవరి 20న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర



ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు పద్నాలుగు నెలలు గడుస్తున్న పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారయిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన ఐదు గ్యారంటీలలో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదని,తెలంగాణ ప్రజల భవిష్యత్తుని బంగారు బాటలో నడిపిస్తామని గొప్పగా చెప్పిన మాటలన్నీ ఒక్కొక్కటి పేల పిండివలే గాల్లో కలిసిపోతున్నాయన్నారు.నిరంకుశపాలనకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామిక పాలన అందిస్తామని ప్రజాస్వామిక పాలన మాటలకే పరిమితమైందని కేసీఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా పాలిస్తామని ఊరువాడ చాటింపు చేసిన కాంగ్రెస్ పాలన గత పాలకులు అడుగుజాడల్లో నడుస్తుందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు బోగి సారంగపాణి, జక్కుల తిరుపతి, సాంబయ్య, వెంకటేశ్వర్లు, పివైఎల్ జిల్లా నాయకులు రంజిత్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పూలక్క, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు గొర్రె ప్రదీప్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో కొనసాగుతున్న లింగమంతుల స్వామి జాతరకు ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు



చల్ల శ్రీపాల్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, ఓబిసిఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, ఈదునూరి సాయికృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో డిసెంబర్ 2024 నెలలో నిర్వహించిన బిఏ, బికామ్, బిఎస్‌సి(లైఫ్ సైన్స్‌స్) మరియు బిఎస్‌సి (ఫిజికల్ సైన్స్‌స్) మొదటి మరియు మూడవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు కాకతీయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామ్ చంద్రం, మరియు



కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల విడుదల చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్‌ని కళాశాల అటానమస్ సెమిస్టర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినందుకు కాకతీయ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే.ప్రతాప్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ ఫలితాల వివరాలు తెలిపారు.బిఎస్‌సిలో 41.67శాతం, బిఏలో 50శాతం, బికామ్‌లో 54.55శాతం, ఓవరాల్‌గా 47.30శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఈ ఫలితాలు క్యూఆర్ కోడ్ మరియు లింక్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్‌తో పాటు పరీక్షల నియంత్రణ అధికారి ఎస్.కమలాకర్, కళాశాల ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ బి.సత్యనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ ఎం.సోమయ్య, అదనపు పరీక్ష నియంత్రణ అధికారి డా.భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన హెచ్‌డి ట్రైనింగ్ కార్యక్రమం

నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఫిబ్రవరి 11వ తేదీ నుండి శుక్రవారం వరకు 4రోజుల నుండి హెచ్‌డి ట్రైనింగ్ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది.ఆదర్శ మండల సమైక్యలో హెచ్డి మానవ అభివృద్ధి సూచికల పైన నాలుగు క్లస్టర్లు నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం మరియు గ్రామ సంఘం అధ్యక్షురాలు మరియు హెల్త్ సానిటేషన్ కమిటీ మెంబర్ ప్రతి గ్రామ సంఘానికి ముగ్గురు చొప్పున 39 గ్రామ సంఘాలలో నాలుగు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఇందులో ఆరోగ్యమే మహాభాగ్యము, ఆహారంతో ఆరోగ్యం, పోషకాలు నష్టపోకుండా వంట చేసే పద్ధతులు, పిల్లల పోషణ, రక్తహీనత, వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పౌష్టికాహారము హెల్త్ వాష్ అన్ని అంశాల పైన నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం మహేందర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్మెంట్ నుండి బొజ్జ కల్పన, సఖి కేంద్రాలు, అత్తమామల తగాదాలు మరియు, చిన్నపిల్లల జాగ్రత్తలు హెల్ప్ లైన్ నెంబర్స్ మొదలు వివరాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ మండల సమైక్య అధ్యక్షురాలు వీణ, కవిత, శ్వేత, సీసీలు యాకూబ్, శోభ, వనమ్మ, మహేందర్, వివోఏ తండరాని శ్రీను, లక్ష్మణ్, బాలాజీ, మండల సమైక్య అకౌంటెంట్ రవి మొదలగు వారు పాల్గొన్నారు.



## 15 న కొడవటంచ జాతర వేలం పాటలు

*రేగొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

ఈ నెల 15 శనివారం రోజున కొడవటంచ జాతర వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుట, లడ్డు, పులిహోర అమ్ముకొనుటకు సీల్డ్ టెండర్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తడకలు, పందిళ్లు, రంగులు, సున్నాలు వేయుటకు బహిరంగ వేళములు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు ఇట్టి టెండర్లు పాల్గొనగలరని తెలిపారు.

## ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులకు నష్టం

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్

*రేగొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయన రావు నిర్లక్ష్యంతో ఎస్సారెస్పీ ఆయకట్టు 9746 ఎకరాల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆరోపించారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఎస్సార్ ఎస్పీ కాలువ పూడిక తీత పనులను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి యాసంగి నాటుకు ముందే చెరువులను ఎస్సారెస్పీ నీటితో నింపాడని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సత్యనారాయన రావు మాత్రం రైతులు నారు వేసే సమయం పూర్తయ్యాక ఇప్పుడు నీళ్లు తెస్తున్నానని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో నీటిని అందిస్తే రైతులు ఇతర పంటలకైన వినియోగించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. పూడికతీత కూడా అసంపూర్తిగా చేస్తున్నారని దీని వల్ల చివరి ఆయకట్టు కు నీళ్లు ఎలా చేరుతాయని ప్రశ్నించారు. రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టి నాయకులు రైతులు ఆడగకుండానే చెక్ డ్యాం లు నిర్మించిన గండ్ర వెంకటరమణారెడ్డి ని విమర్శించడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే పూర్తిగా కాలువల్లో పూడిక తీసి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ సామల పాపిరెడ్డి, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్, బీఆర్ఎస్ రేగొండ టౌన్ అధ్యక్షులు కొలెపాక భిక్షపతి, బీసీసెల్ మండల అధ్యక్షులు బండి రమేష్, నాయకులు మైస జీవన్, ఎడ్ల గణేష్ పాల్గొన్నారు.

## దృశ్యమాలిక ఆవిష్కరిస్తున్న కేయూ వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

సమిష్టితత్తం, సమన్వయంతో పెద్ద పెద్ద జాతీయస్థాయి సదస్సుల నిర్వహణ సాధ్యం అని నిరూపించిన కాకతీయ యూనివర్సిటీ" అని విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ చరిత్ర టూరిజం మేనేజ్మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య టి. మనోహర్ సారధ్యంలో నిర్వహించిన 82 వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, 49వ ఎపిగ్రాఫికల్ సొసైటీ వార్షిక సమావేశం 43ప్లేస్ నేమ్స్ సొసైటీ వార్షిక సమావేశంకు సంబందించిన దృశ్యమాలిక ను సమర్పించిన సందర్భంగా విభాగ అధ్యాపకులతో మాట్లాడారు. విశ్వవిద్యాలయం ఎంత పెద్దసదస్సు అయిన నిర్వహించగల మానవ వనరులు, ఇతర వనరులు విశ్వవిద్యాలయంకు ఉన్నాయని గుర్తు చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచుతాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతోపాటు, విభాగ అధిపతి డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ ఎం.కృష్ణ సుమంత్, డాక్టర్ కే.నాగేశ్వర్‌రావు, డాక్టర్ కే.వి.ఎస్.నరేందర్, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ ఎ.కుమార్ పాల్గొన్నారు.



## టీఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులుగా అరిగేల జనార్ధన్ గౌడ్

*కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కాటారం మండలం ఆంధ్రప్రభ ఆర్ సి ఇన్చార్జి రిపోర్టర్ అరిగెల జనార్దన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షులుగా ఎడ్ల సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా జనార్ధన్ గౌడ్ కు స్థానిక పాత్రికేయులతోపాటు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగాలి

*పర్వతగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగినప్పుడే ఉత్తమమైన ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాంబయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టీటీడబ్ల్యూఏహెచ్ఎస్(బీ)లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై చక్కటి వేశాదారణలో తరగతులు నిర్వహించారు. హెడ్ మాస్టర్‌గా సందీప్, మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు హెచ్‌డబ్ల్యూఓ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఐ యాదగిరికి సన్మానం

*పర్వతగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మండల కేంద్రం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ యాదగిరికి ఎస్ఐగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్లో ప్రమోషన్ రావడంతో శుక్రవారం పోలీస్ స్టేషన్ స్టేషన్‌లో స్థానిక ఎస్ఐ ప్రవీణ్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ప్రజా సేవలో మరిన్ని పదోన్నతులు పొంది ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో గెలుపొందిన గురుకుల విద్యార్థినీలు

*పర్వతగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన ఎం.రుచిత, ఫస్ట్ ఎంపిసి జాతీయ స్థాయి ఫెన్సింగ్ గేమ్‌లో గెలుపొంది రజిత పతాకం సాధించినట్లు ప్రిన్సిపాల్ పీ.అపర్ణ తెలిపారు. బీహార్‌లోని పాట్నాలో పాటలీపుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 10, 11, 12, 13వ తేదిన జరిగే పోటీల్లో గెలిచిన రుచితను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, పేరెంట్ కమిటీ అభినందించారు.

# జయశంకర్ వార్త

## సింగరేణి సి అండ్ ఎండికి వినతి పత్రం

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థ సీ అండ్ ఎండి ఎన్ బలరాం భూపాల పల్లి ఏరియాలో శుక్రవారం పర్యటించగా కార్మికుల సంబంధించిన సమస్యలపై సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్ కాలి చేసిన ప్రతి కార్మిక కుటుంబానికి హెచ్ ఆర్ ఏ అందజేయాలని, మంజునగర్ ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులను నియమించాలని డయాలసిస్ సెంటర్ తో పాటు ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని కోరారు. కేటీకే టు త్రీ ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను సింగరేణి కార్మికుల ద్వారా చేపట్టాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు సింగరేణి కార్మికులకు గృహవసతిని కల్పించడం కోసం మరో వెయ్యి క్వార్టర్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. భూపాల్ పల్లి ఏరియాలోని సింగరేణి పాఠశాలలో సిబిఎస్ సిలబస్ అమలు చేయాలని సి అండ్ ఎం డి బలర్నా కు వినతిపత్రం అందజేశారు. కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ రాజేందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, బ్రాంచి సెక్రటరీలు షేక్ హుస్సేన్, బొడ్డు అశోక్, కుడుదుల రాయమల్లు, ఫిట్ సెక్రటరీలు పొనగంటి కృష్ణ, మండల శ్రీనివాస్, సమ్మయ్య భద్రయ్య, భరత్, చేరాలు, సందీప్ సింగ్, వసంత్ లు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లాలోని గొర్లవీడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్యవైశ్యుడు దొంతుల లింగమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదం కి గురై భూపాలపల్లి లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ చికిత్స పొందగా విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య సభ్యులు తోడుపునూరి వెంకటేశ్వర్లు వరంగల్ వాసవి హెల్పింగ్ హ్యాండ్ ట్రస్టులో గల తాడికొండ ప్రభాకర్ కు వివరాలు తెలుపగా స్పందించిన ఆయన ట్రస్టు సభ్యులతో మాట్లాడి వెంటనే స్పందించి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు . గొర్లవీడు ఆర్యవైశ్య సంఘ సభ్యులు వరంగల్ వాసవి హెల్పింగ్ హ్యాండ్,ప్రభాకర్, వెంకటేశ్వర్లకు గొర్లవీడు ఆర్యవైశ్య సంఘం తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇసుక ఓవర్ లోడ్ నియంత్రణకు చెక్ పోస్ట్ ఏర్పాటు

### కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్

*మల్హార్ రావు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మండల పరిధిలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీలలో మరియు మండల పరిధిలో రవాణా జరుగుతున్న ఇసుక లారీలలో పరిమితికి మించి ఇసుక రవాణా జరగకుండా నియంత్రించ డానికి కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వల్లెంకుంట క్రాస్ వద్ద 24 గంటలు పని చేసే విధంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు నిఘా ఉంటుందని, ఓవర్ లోడ్ తో ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా గురువారం రాత్రి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించగా ఓవర్ లోడ్ తో వెళుతున్న ఒక లారీని గుర్తించి కొయ్యూరు పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# సేవాలాల్ ఆలయం స్థలంపై వివాదం

**-ఆలయంలోకి వెళ్లకుండా మాజీ ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు**

**-గేటుకు తాళం వేసిన పోలీసులు**



మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: మహబూబాబాద్ పట్టణ శివారు అనంతారం రోడ్‌లో ఉన్న సేవాలాల్ ఆలయంపై కొంతమంది కాంగ్రెస్ గుండాలు రాజకీయం చేస్తున్నారని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆలయం సమీపంలో ఉన్న తమ ఇంట్లో ఉండగా మా కుటుంబ సభ్యులపై పోలీసులు దౌర్జన్యం చేసి బయటకు పంపారని మండిపడ్డారు. గత రెండు రోజుల క్రితం కొంతమంది కాంగ్రెస్ గుండాలు గేటు లోపలికి వెళ్లి సమీపంలో ఉన్న గుట్టకు నిప్పు పెట్టారని ఫైర్ ఇంజన్‌ను పిలిపించి మంటలను ఆర్పించామన్నారు. కొంతమంది వ్యక్తులు రెచ్చగొడితే శంకర్ నాయక్ బెదిరే వ్యక్తి కాదని ఘాటుగా సమాధానం ఇచ్చారు. సేవాలాల్ మహారాజ్ గుడి భారతదేశంలో ఆంధ్రలోని గుత్తిలో ఉందని దానికి దీటుగా తెలంగాణలోని మహబూబాబాద్‌లో నిర్మాణం చేపట్టామని ఇంకా నిర్మాణ దశలోనే ఉందని ఇది నా సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. మా ఇంట్లోకి మేము వెళ్లడానికి అభ్యంతరం ఎంటని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దంపతులను పోలీస్, రెవెన్యూ అధికారులు లోపలికి అనుమతించక పోవడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సేవాలాల్ ఆలయం పోలీస్ వలయంలో ఉంది. అదేవిధంగా నిన్న మల్యాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని మాట్లాడారని, హార్టికల్చర్ కళాశాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మాట్లాడే ముందు ఒకసారి ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి అడ్డుఅదుపు లేకుండా ఇష్టారీతిలో నాయకులు వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. ఆలయాలపై, శవాలపై రాజకీయాలు చేయకూడదని హితవు పలికారు. తనను కావాలని రెచ్చకొట్టే విధంగా వ్యవహరిస్తే పరిస్థితి సీరియస్‌గా ఉంటదని హెచ్చరించారు. నేడు, రేపు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు పరీక్షల మెటీరియల్, జికెపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ వ్యవస్థాపకులు, సైంటిస్ట్ మోహన్ సూచన మేరకు శుక్రవారం పంపిణీ చేసినట్లు ఎంఈవో దేవేంద్ర చారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మేలు కోసం ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ 2010 నుండి పేద విద్యార్థుల కలలను నెరవేర్చడంలో నిబద్ధతో పనిచేస్తుందని తెలిపారు. టిజిటిటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, బిచ్చా, కిషన్, రాంజీ, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో ఏపిఎం నర్సింహారావు ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో జెఆర్సి వారు ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్ శ్రీలత మాట్లాడుతూ ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, బాల్య వివాహాలు చేయడం వలన ఎదురయ్యే సమస్యల గురించి, మానవ అక్రమ రవాణా, బాలకార్మికుల వ్యవస్థ, ఫోక్సో చట్టం గురించి, టోల్ ఫ్రీ నెంబర్లు 1098,100గురించి వివరించారు. కమ్యూనిటి మొబిలైజర్ ఉమామహేశ్వరి, సిసిలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చిపంటకు మద్దతుధర ప్రకటించాలి

కురవి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



రైతులు పండించిన మిర్చి పంటకు మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ బృందంతో కలిసి కురవి శివారులోని మిర్చి కల్లాల్లో మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరా మిర్చి తోటకు లక్ష నుండి లక్షయాభై వేల వరకు పెట్టుబడి పెట్టి మిర్చి పంటను పండించి మార్కెట్‌కు తీసుకెళ్లగా మునుపెన్నడూ లేని విధంగా అక్కడ క్వింటాల్‌కు రూ.10 నుండి 12వేలకు కొనుగోలు చేయడంతో రైతాంగం విలవిలలాడుతున్నారని దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరించడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు సమన్వయంతో ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా క్వింటాల్ మిర్చికి రూ. 20నుండి 25వేల వరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న గజ్జి చంద్రయ్య, జిన్నె సూర్యనారాయణ, కందుల శరత్ పాల్గొన్నారు.

## కుల,మతాంతర వివాహాలను ప్రోత్సహించాలి

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



కుల, మతాంతర వివాహాల ను ప్రోత్సహించి అట్టి వివాహాలు చేసుకున్న వారికి అండగా ఉండాలని గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో దుడ్డెల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా భారతదేశంలో కుల వ్యవస్థ పెరుకుపోయిందని ఇది క్యాన్సర్ కంటే ప్రమాదకరంగా మారిందని అన్నారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని రాజ్యాంగమే పేర్కొందని గుర్తుచేశారు. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన జరుగాలని, మతం కంటే మానవత్వం గొప్పదై ఉండాలని, కుల దురహంకార హత్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను నిలదీయాలన్నారు. మనుషులంతా ఒక్కటే అనే భావనకు దోహదపడే కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలను ప్రోత్సహిస్తూ ప్రత్యేక చట్టం చేయాలన్నారు. అనంతరం కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందుల మహేందర్, చీపిరి యాకయ్య, యాకుబ్, ప్రశాంత్, సురేష్, ఎల్లయ్య, నాగరాజు, గణేష్, వెంకటేశ్వర్లు, వివాహ జంటలు: ముత్యం బాలకృష్ణ-అశ్విని, రాజేందర్-రాధిక, శ్రావణ్‌కుమార్-మనీషా, అశోక్-అనూష, వంశీ-సన పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**-మరిపెడ సిఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్**

మరిపెడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



అక్రమ ఇసుక రవాణాపై జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఉక్కుపాదం మోపుతున్నట్లు మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో వారు మాట్లాడుతూ మరిపెడ సర్కిల్ పరిధిలోని ప్రజలు అక్రమ వ్యాపారాలు ఇసుక, నల్లబెల్లం, రేషన్ బియ్యం, గంజాయి, నాటుసారాయి లాంటి వ్యాపారాలు చేస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో పాటు తండాలలో ఎవరైనా అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తుంటే అట్టి సమాచారాన్ని పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సిఐ వెంట ఎస్సైలు బొలగాని సతీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వేసవిలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి

**-డిఆర్‌డివో మధుసూదన్‌రాజు**

బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



ప్రస్తుత వేసవిలో నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరు అందించాలని డిఆర్‌డివో మధుసూదన్‌రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని చర్లపల్లి, ఇర్సులాపురం, కోటగడ్డ, కొత్తపేట, సంతులాల్‌పోడు గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు రాని బ్యాగ్‌లలో మళ్లీ గింజలు నాటాలన్నారు. ఎదుగుతున్న మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. షెడ్ నెట్ త్వరగా వేయాలన్నారు. ఏపివో నరేష్, టిఏ శేఖర్, రమేష్, హాఫీజ్, మంజుల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం అభినందనీయం

గార్ల, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:



జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేయడం అభినందనీయమని ఎస్సై షేక్ రియాజ్‌పాషా అన్నారు. మండల పరిధి జీవంచిపల్లిలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జైభీం యూత్‌తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజ సేవలో యువత, సేవసంఘాలు ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో తమవంతు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్‌లో యూత్ ఆధ్వర్యంలో సమాజం సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని కోరారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు విజయశ్రీ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈశిబిరంలో 25మంది ముందుకు వచ్చి రక్తదానం చేశారని, రక్తదానం శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు పెద్దపంగి సాయికుమార్, చలవది రజిత, మాగి మోహన్, పిడమర్తి నాగరాజు,లకు ప్రతిఒక్కరికి జైభీమ్ యూత్ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు, ప్రముఖులు జిత్తు అగ్రవాల్, వజ్రం నాగేశ్వరావు, గిన్నారపు సీతారాములు, విజయబ్లడ్ బ్యాంకు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, గ్రామస్తులు, తదితరులున్నారు.

# ఎమ్మెల్యే సారూ...

# మలాంటి పేదలకు న్యాయం చేయండి

## ఉండటానికి ఇల్లు,

## తినటానికి తిండిఉంటే చాలు

*నెల్లికుదురు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

ఇందిరమ్మ రాజ్యంలో మాలాంటి పేదలకు న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నాను,నాకు ఉండటానికి ఇల్లులేదు,తినడానికి తిండి తిప్పలుగా మారి కడుబీదస్థితిలో ఉన్న మాలాంటి వారికి ఉండటానికి కనీసం నీడకోసం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రజాపాలన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డా.మురళినాయక్‌ను వేడుకుంటున్నానని మండలంలోని శ్రీరామగిరి శివారు పంతులు తండాకు చెందిన ఓ గిరిజన మహిళా ఆంగోతు మంగమ్మ వేడుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే...మండల కేంద్రంలోని ఇరానీ టీస్టాల్‌లో రోజువారి కూలిగా



పనిచేస్తూ క్రమంలో శుక్రవారం 'ప్రభాతవార్త'తో తన ఆవేదనను తెలుపుతూ...తనకు ఉండటానికి ఇల్లు లేదని,తినడానికి తిండి కష్టంగా మారిన క్రమంలో ఈ టీస్టాల్‌లో రోజువారి కూలిగా పనిచేస్తూ వచ్చినా అకూలి డబ్బులతో తన ఖర్చులు తీర్చుకోవడంతోపాటు 12వ తరగతి చదువుతున్న తన కూమారుని ఖర్చులకు పంపిస్తున్నాని,తన అత్తగారి ఇల్లు జంగిలిగొండ కానీ భర్త వదిలేయడంతో తల్లిగారి ఇచ్చిన ఇల్లుజాగలో చిన్నపాటి గుడిసేలో జీవనం కొనసాగిస్తున్నానని,ఇందిరమ్మ రాజ్యంలో నాలాంటి నిరుపేదకు ఓ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నీడకల్పించాలని ఎమ్మెల్యేకు రెండు చేతులు జోడించి నమస్కారిస్తూ వేడుకుంటున్నామని తన ఆవేదనను వెల్లబుచ్చారు.సారూ...ఎమ్మెల్యే సారు మా గోడు వినండని వేడుకుంటున్నారు.

ఈ రోజుల్లో కూడ ఇల్లులేక,తిండి దొరుకక జీవనం కష్టంగా మారిన దీనిస్దితిలో ఉన్నటువంటి అనేక మంది నిరుపేదలు ఉన్నారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఓ అండ దొరుకుందని బొలేడు ఆశతో ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడ్తుంది.అందులో ముఖ్యమైనవి ఉండటానికి ఇల్లు,తిండికోసం రేషన్‌కార్డులు ఈ క్రమంలో అధికారులు ఈలాంటి నిజమైన అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి ఈ సంక్షేమాలు అందుతే సంతోషించే పేద ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకోసం వేయికండ్లతో ఎదురుచూస్తున్నారు.

# తొర్రూరు వార్త



## ఉత్తమ ఫలితాలు సాదించేలా కృషిచేయాలి

### అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ

*చిన్నగూడూరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త*



మండలంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాదించే విధంగా ఉపాద్యాయులు కృషిచేయాలని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్, మండల ప్రాథమిక పాఠశాల, రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణ పనులను సంబందిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే సిద్ధం చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, షెడ్యూల్ ప్రకారం శానిటేషన్ నిర్వహించాలన్నారు. నిర్మాణంలో ఉన్న రెండు పడకగదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల గురించి సంబందిత అధికారులకు సూచించారు ఆయన వెంట స్థానిక తహశీల్దార్ షేక్ మహబూబ్ అలీ, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి రామారావు, పంచాయతీ విస్తరణ అధికారి రజిని, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్ ఉన్నారు.

## వ్యవసాయ అధికారులు క్షేత్ర పర్యటన

### ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు

*ఇరుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 14*



మహబూబాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు చిన్న ముప్పారం గ్రామ శివారులో గల పంట పొలాలలో వ్యవసాయ విస్తరణ అధికారి నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు సలహాలు రైతులకు అందించారు ఈ కార్యక్రమం ద్వారా చిన ముప్పారం గ్రామంలో 2000 ఎకరాలలో గల పంటలను ప్రతి ఒక్క పొలానికి వెళ్లి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని అలాగే ఈ పంటల యొక్క ఫోటోలను ఆన్లైన్ ద్వారా అప్లోడ్చేయడం జరుగుతుందని వివరించారు. ఏవో టెక్నికల్ రాజు, మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్, ఏ ఈ ఓ ముజాహిద్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పౌరసరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు

### అదనంగా ఉన్న7 క్వింటాల బియ్యం సీజ్

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 14*

మండలంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ఆకస్మిక తనిఖీ శుక్రవారం నిర్వహించారు వివరాలలోకి వెళితే మండలంలోని కొమటిపల్లి గ్రామంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చుట్టుపక్కల మండల రైస్ మిల్లులకు డీలర్లు తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు బానోతు శాంతి కి చెందిన షాప్ నెంబర్ 24 లో అదనంగా 7 క్వింటాల ఐదు కేజీల బియ్యం ఉండటంతో వాటిని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు వారి వెంట డీఎసిహెచ్వో రమేష్,ఆర్ ఐ నరసింహారావు పాల్గొన్నారు



## పాఠశాలకు కుర్చీల వితరణ

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 14*



మండలంలోని కోమటిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు బీఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ జల్లె శ్రీను శుక్రవారం పిల్లలకు కుర్చీలు అందజేశారు వాటితో పాటు మంచినీటి సదుపాయం కల్పించారు కుర్చీల వితరణ చేసిన శ్రీనును ఉపాధ్యాయ బృందం పలువురు గ్రామస్తులు అభినందించారు

## లైబ్రరీ సైన్స్ విభాగ గోడపత్రిక విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ సెంట్రల్ లైబ్రరీ డిపార్టుమెంటు అఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సు అధ్వర్యంలో ఒకరోజు జాతీయ సదస్సు వన్ నేషన్ వన్‌సబ్ స్క్రిప్షన్ అనే అంశం పై ఈనెల21వ తేది (శుక్రవారం)న నిర్వహిస్తునట్టు సెమినార్ డైరెక్టర్, విశ్వవిద్యాలయ లైబ్రరీ మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య సి.జే. శ్రీలత, కన్వీనర్ డాక్టర్ బి.రాధిక రాణి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి అవిష్కరించినట్టు, ఈ కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్‌లు ఇజాక్ ప్రభాకర్, తేజావత్ జావేర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాలకు అదనపు సంచాలకుల నియామకం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ వసతిగృహాలకు అదనపు సంచాలకులుగా ఫిజిక్స్ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎ.నరేందర్, మైక్రో బయాలజీ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఈ. సుజాతను ఒక సంవత్సరకాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. వీరిని వసతి గృహసంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్ పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నెలకుర్తి గోవర్ధన్ నుండి నియామకం

*ప్రభాతవార్త,నరసింహుల పేట*



బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నర్సింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన నెలకుర్తి గోవర్ధన్ రెడ్డిని ఎంపిక చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎంపిక కృషిచేసిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తాను చాటుకుంటామని ఆయన అన్నారు.

## ముగిసిన అధ్యాయనోత్సవ బ్రహ్మోత్సవాలు

### గుడి చుట్టూ ఎడ్ల బండిపై ముస్లీం సోదరుడు "పాషా"

### పండుగలో వెల్లి విరిసిన మత సామరస్యం

*నర్సింహులపేట,ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామంలో శ్రీ సీతారామ, వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా..చివరి రోజు శుక్రవారం సాయంత్రం బండ్లు తిరుగుటలో.. గ్రామానికి చెందిన వంగాల ప్రవీణ్ రెడ్డి పొట్టి ఎడ్ల బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వినూత్న ఆకర్షణగా ఉండడంతో గ్రామస్తులందరూ ఆసక్తిగా తిలకించారు.కొంతమంది రైతులు దాని గురించి తెలుసుకోగా..వంగాల ప్రవీణ్ రెడ్డి అంతరించిపోతున్న పాత సాంప్రదాయాన్ని మళ్లీ వెలుగులోకి తేవాలన్న ఉద్దేశంతో లక్ష రూపాయలు వెచ్చించి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నుంచి పొట్టి ఎడ్ల బండి పొట్టి ఎద్దులను కొనుక్కొచ్చి పొట్టి బండిని తయారు చేయించినట్లు తెలిసింది.గ్రామానికి చెందిన ముస్లిం సోదరుడు "పాషా"ఆ ఎడ్ల బండిపై గుడి చుట్టూ సవారి చేస్తుండగా ప్రజలు ఆసక్తిగా తిలకిస్తూ హిందువుల పండుగలో పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలవడంతో ఆయనను గ్రామస్తులందరూ ఆసక్తిగా తిలకించారు.

# తల్లుల దర్శనం కోసం తరలివచ్చిన భక్తులు

## కిటకిటలాడిన జాతర ప్రాంగణాలు

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు శ్రీ సమ్మక్క సారాలమ్మ మినీ జాతరలో శుక్రవారం కూడా భక్తులు సందడి చేసారు. ఈనెల 12న మినీ జాతరను ప్రారంభించగా రెండు రోజులుగా వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించుకొని వెళుతున్నారు. జాతర సాంప్రదాయ రీతిలో కమిటీ ప్రతినిధులు, పూజారులు, వడ్డెలు నిత్య



కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తుడుం మోతలు, ఒడ్డెల పూనకాలు, మైకుల మోతలతో జాతర ప్రాంగణం హోరెత్తిపోతోంది. తల్లులకు పసుపుకుంకుమలు, ఒడి బియ్యం సమర్పణ తర్వాత గురువారం రాత్రి గుడిమెలుగుడు వేడుకను ఘనంగా నిర్వహించారు. జాతరకు తరలివస్తున్న భక్తులు సమ్మక్క, సారాలమ్మ గద్దెలపై ఉన్న శక్తిపీఠాల వద్ద మోకరిల్లి తమ కోర్కెలు తీర్చాలంటూ వేడుకుంటున్నారు. కొబ్బరికాయలు కొట్టి తల్లులను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు భక్తులు ప్రయత్నించగా మరికొందరు తాము మొక్కుకున్న విధంగా బంగారం (బెల్లం) సమర్పిస్తున్నారు. ప్రధాన పూజారి దారం సిద్దు ఆధ్వర్యంలో పూజారులు భక్తులకు కుంకుమలు పెడుతూ ఆశీర్వదిస్తున్నారు. జాతర ప్రాంగణంలో ఉన్న తల్లుల గద్దెలతో పాట పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ గద్దెలను కూడా భక్తులు దర్శించుకొని పూజలు చేస్తున్నారు. మొక్కులున్నవారు తలనీలాలు కూడా సమర్పిస్తున్నారు. మూడవరోజు తహసిల్దార్ స్వేత జాతరను సందర్శించి తల్లులను దర్శించుకున్నారు. కాగా మినీజాతరను ముందుగా ప్రకటించిన విధంగా శనివారం నాటితో ముగించనున్నట్లు జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని ఏపూరు శివారు పాకాలవాగు ఒడ్డున నిర్వహిస్తున్న గబ్బిలాలమడుగు మినీజాతరలో కూడా రెండు రోజులుగా భక్తుల సందడి నెలకొంది.

# 50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలి

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

50 ఆకుల తునికి ఆకు కట్టకు రూ.6 చొప్పున చెల్లించాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కోడి సోమయ్యలు డిమాండ్ చేసారు. గూడూరులోని ఎన్డీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తునికాకు యూనిట్లకు వెంటనే టెండర్లు పిలిచి ఫ్రూనింగ్ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సంవత్సరం తునికాకు సేకరణ ప్రక్రియను త్వరగా ప్రారంభించాలన్నారు. గతంలో కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లింపులలో చోటు చేసుకున్న అవకతవకలు, అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి భాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. తునికాకు రేటును పెంచడం ద్వారా అటు ప్రభుత్వానికి, ఇటు కాం ట్రాక్టర్లు, కూలీలలకు లాభం జరుగుతుందన్నారు. ఆకు సేకరణలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన కూలీల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 196 యూనిట్ల ద్వారా ఆకు సేకరించే ప్రభుత్వం ఆకు సేకరణ కూలీలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, శ్రమకు తగిన విధంగా రేటు పెంచాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగ రణధీర్, దొంతోజు ఉపేందర్, ఎస్‌కె బాబు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యుడి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని ధనసరి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆర్ఎంపి వైద్యుడు గోపాల వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. సంఘం ఆధ్వర్యంలో రూ.36 వేలు ఎఫ్‌డి చేసిన పత్రాన్ని ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు అందజేసారు. గ్రామీణ వైద్యులందరు సంఘటితంగా ఉండి మనలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ఆదుకునేందుకు ముందుకు రావాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గౌరోజు రవీంద్రచారితో పాటు సంఘ ప్రతినిధులు ఎండి నజీర్‌అహ్మద్, పిల్లి శ్రీనివాస్, యాకాంతం, భాస్కర్, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, వేణు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్‌కు తరలిరావాలి

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో ఈనెల 20న తలపెట్టిన ఛలో



హైదరాబాద్‌కు పెద్దెత్తున తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇవే కాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అనేక ఇతర హామీల అమలు విషయంలో కూడా వాటి ఊసెత్తడంలేదని ఆరోపించారు. రోజుకో పార్టీ మారేవారిని తమ పార్టీలో చేర్చుకోవడం పై ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చూపడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా ఉద్యమాలను రూపొందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఛలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొట్టెం అచ్చన్న, గజ్జి లింగన్న, తిరుపతమ్మ, భరత్, వజ్జయ్య, సమ్మన్న, వెంకన్న, నర్సయ్య, లక్ష్మయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# గొప్ప ఆధ్యాత్మిక గురువు సేవాలాల్

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

బంజారా జాతి ప్రత్యేకతను, వారి సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప ఆధ్యాత్మిక గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని గూడూరు తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ వీరసా ్వమిలు అన్నారు. సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను ఎస్టీవిఎస్, టిబిఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆచారాలు, కట్టుబాట్లు విచ్ఛిన్నం కాకుండా తన వంతు ప్రయత్నం చేసిన సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను గూడూరులో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. యువత ఆయన మార్గంలో పయనించాలన్నారు. ఈ సందర్భంగా బంజార పూజారులు ప్రత్యేక పూజల ద్వారా సేవాలాల్ మహరాజ్‌ను కొలిచారు. భోగ్‌బండారో నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎస్టీవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్న, టిబిఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య సురేష్‌లతో పాటు వివిధ పార్టీలకు చెందిన ప్రధాన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.








# తునికాకు టెండర్లను వెంటనే నిర్వహించాలి : గౌని ఐలయ్య

*కొత్తగూడ ఫిబ్రవరి 14 ప్రభాత వార్త*

తునికాకు ఫ్రూనింగ్ సీజన్ దాటిపోతున్నా ఇప్పటివరకు రాష్ట్రంలో తునికాకు టెండర్లను పిలవకపోవడంలో ఆంతర్యమేమిటని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రశ్నించారు. శుక్రవారం మండలం లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఒరిస్సా, మధ్యప్రదేశ్,చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలలో తునికాకు టెండర్లు ఖరారయ్యాయని తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారి కూడా



టెండర్లు పిలవకపోవటం శోచనీయమన్నారు. అటవీ ప్రాంతంలోని ఆదివాసీ, గిరిజన పేదవర్గాల వారికి వేసవిలో ఉపాధి కల్పించే తునికాకు ద్వారా ప్రభుత్వం కోట్ల రూపాయల లాభాన్ని గడిస్తున్నదని,అయినప్పటికీ సకాలంలో టెండర్లు పిలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి మాసంలోనే టెండర్లు నిర్వహించే ప్రభుత్వం, అటవీశాఖ ఇంతవరకు ఎందుకు టెండర్లు పిలవలేదని ఆయన అన్నారు.ఫిబ్రవరి మొదటి వారంలో ఫ్రూనింగ్ నిర్వహిస్తేనే నాణ్యమైన తునికాకు వస్తుందని కానీ ఫిబ్రవరి మధ్యలోకి వచ్చినా టెండర్ల నిర్వాహణే ఇంకా మొదలు పెట్టలేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో తునికాకు సేకరణ కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఐలయ్య అన్నారు.తునికాకు టెండర్ల ఆలశ్యంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,వాటన్నింటినీ నివృత్తి చేసి తక్షణమే టెండర్లు పిలిచి ఏజెన్సీ ప్రజలు ఉపాధి కోల్పోకుండా చూడాలని డిమాండ్ చేశారు.మన రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఆలశ్యం చేయటం వలన కాంట్రాక్టర్లు పక్క రాష్ట్రాలకు వెళ్ళి అక్కడ తునికాకు యూనిట్లు తీసుకొన్నారని,ఇప్పుడు టెండర్లు పెట్టినా ఆకు దిగుబడి రాదనే కారణంగా కాంట్రాక్టర్లు ముందుకు రారని అన్నారు. ఏజెన్సీ ప్రజల ఉపాధి విషయంలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం సిగ్గు చేటన్నారు.వెంటనే టెండర్లు నిర్వహించకపోతే ప్రజాందోళన నిర్వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, తాటి రామయ్య, మద్దెల వెంకటేష్, ఈసం రామస్వామి, ఈ సంసారయ్య,మద్దెల విజయ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మండల నాయకులు

*కొత్తగూడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మండలం లోని కార్లాయి గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి కుటుంబానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు శుక్రవారం 50 కి బియ్యం ఇచ్చిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బోల్లు రమేష్,బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శిర బోయిన కళ్యాణ్, బీసీ సెల్ మండల నాయకుడు భిక్షపతి, కార్లాయి మాజీ సర్పంచ్ ప్రసాద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకన్న ముత్తయ్య దేశీయ నాయక్ పాల్గొన్నారు



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాల కల్పన ముఖ్యం

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాలు కల్పన ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, విద్యా, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ప్రణాళిక, ఎస్సి, బిసి, మైనారిటీ, కెజిబివి, సాంఘిక సంక్షేమ, జ్యోతిబా పూలే సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ఇచ్చిన అధికారులు అందచేసిన ప్రతిపాదనలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులు, సౌకర్యాలు కల్పనపై అందచేసిన ప్రతిపాదనలకు సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవడానికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వసతి గృహాల్లో త్రాగునీరు, శౌచాలయాలు, మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం, హై మాస్ట్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని వసతి గృహాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీలు క్రమం తప్పక ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు క్రమం తప్పక వసతి గృహాలల్లో మెనూ అమలును తనిఖీలు చేస్తూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు వెలకట్టలేని సంపద అని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు పెట్టొద్దని, వేసవిలో త్వరగా పాడై పోయే అవకాశం ఉందని ఎప్పటి కపుడు తాజా ఆహారాన్ని పెట్టాలని



సూచించారు. సౌకర్యాలు, మరమ్మతులు ప్రతిపాదనలు సిపిఓకు అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ,ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, గిరిజన సంక్షేమ శాఖ అకడమిక్ మోనిటర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి



సింగరేణి సంస్థ సీ అండ్ ఎండి ఎన్ బలరాం

భూపాలపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అన్నారు. గురువారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణ, డైరెక్టర్ ఆపరేషన్స్ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు భూపాలపల్లి గనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమకు కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనులలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ కూడా పనిలో అలసత్వాన్ని వదిలి ఉత్సహంగా పని చేయాలని, విధులకు గైర్హాజరు కావడం వలన సంస్థకు అలాగే వారి కుటుంబాలకు కూడా నష్టం జరుగుతుందని తెలిపారు. భూపాలపల్లి ఏరియాకు కావలసిన ఎస్ డి ఎల్ యంత్రాలను విడుదల చేయడం జరుగుతుందని సింగరేణి బలరాం ప్రకటించారు. ఆసుపత్రుల అడ్మినిస్ట్రేషన్ కు మిలిటరీ డాక్టర్ ను నియమిస్తామని, సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని, అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీల ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఇ.పి ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గనులలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించే దిశగా పని చేయాలని, గనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ తి. రాజేశ్వర్ రెడ్డి, మనోహర్ జిఎం (సి పి పి) , జిఎం ( యు జి మైన్స్) రఘునాథ రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, అధికారులు వెంకట రామ రెడ్డి , వెంకట రమణ , మేనేజర్ జాకీర్ హుస్సేన్, గుర్తింపు సంఘం ఏఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ రాజేందర్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆహారభద్రత పాటించకపోతే చర్యలు తప్పవు

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :






ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించాలని, ఆహారాన్ని నిబంధనలకు అనుగుణంగా నాణ్యతప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆహారపరిరక్షణ, ప్రమాణాలశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్రనాయక్ లతో కలిసి కలెక్టర్ ఆహారభద్రతపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహారభద్రతపై ఆహారతయారీ, విక్రయదారులకు ముందుగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని ఆహారభద్రత అధికారులకు సూచించారు. ముందుగా యాక్షన్‌ప్లాన్ రూపొందించుకోవాలని, షెడ్యూలుకూడా ఇవ్వాలని, సంబంధిత అధికారులకు సూచించారు. వినియోగదారులను ఆకర్షించేందుకు ఆహారంలో వినియోగిస్తున్న హానికర రంగులు, నిషేధిత మయనిస్ వినియోగిస్తే జరిగే పరిమాణాలపై విక్రయదారులకు శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆహారభద్రతకై సంబంధిత అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు కావాలని, విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మికంగా పర్యవేక్షణలు చేయాలన్నారు. ఆహారభద్రతలో నియమ నిబంధనలు పాటించని వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, మహిళా శిశుసంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, వ్యవసాయశాఖ అధికారి రామారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆహార భద్రతశాఖ ఉమ్మడి జిల్లాల అధికారి కృష్ణమూర్తి, జిల్లా అధికారి వినీల్, స్వచ్ఛందసేవా సంస్థల ప్రతినిధులు సాధిక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం..

### నియంత్రణకు పకడ్బందీ చర్యలు

### ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ..

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్ఐ తాజుద్దీన్, ఏటూరునాగారం

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,

ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతూ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. ములుగు ఎస్పి డా. శబరీష్. పి ఐపీఎస్ ,ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ శుక్రవారం రాత్రి అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద పోలీసు సిబ్బందితో నిఘా పటిష్టం చేసి ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతు. విస్తృతంగా తనిఖిలు చేపట్టారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ములుగు జిల్లా పరిధిలో ఇసుక క్వారీల పై







నిఘాఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. నిభందనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని ఇసుక మాఫియాను హెచ్చరించారు. క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు, నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. అక్రమ రవాణా పూర్తి స్థాయిలో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు